## 'గురుకుల'లో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోండి

**హుస్నాబాద్, డిసెంబరు 26,ప్రభాతవార్త :** మండలంలోని జిల్లగడ్డలోగల సాంఘీక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలలో ఐదవ తరగతి ప్రవేశాలకు ఆసక్తిగల విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. గురుకుల పాఠశాలలో పిల్లలను గురుకులాల్లో చదివించాలనుకునే తల్లితండ్రులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, వచ్చే నెల 6వ తేదీ వరకు అవకాశం ఉన్నట్లు సూచించారు.

## ఘనంగా పల్లకి సేవ

**పాపన్నపేట, డిసెంబరు 26, ప్రభాతవార్త:** పవిత్ర పుణ్యక్షేత్రం ఏడుపాయల వనదుర్గా భవానిమాత సన్నిదిలో మంగళవారం పల్లకి సేవా కార్యక్రమంలో వైభవంగా భక్తి శ్రద్దల నడుమ నిర్వహించారు. ఆలయ కమిటి చైర్మన్ సాతెల్లి బాలాగౌడ్, ఆలయ ఈఓ మోహన్‌రెడ్డిల ఆద్వర్యంలో అమ్మవారి ఉత్సవ విగ్రహానికి పూజా కార్యక్రమాలు నిర్వహించి అందంగా అలంకరించిన పల్లకిలో ప్రతిష్టించుకుని భక్తి పాటలు ఆలపిస్తూ, భజనలు చేస్తూ ఊరేగింపు నిర్వహించారు. పల్లకి సేవ ఏడుపాయల్లోని పలు వీధుల గుండా కొనసాగుతూ ఆలయానికి చేరుకుంది.

# మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
# వార్త

## ప్రజా పాలనతో ప్రజల సమస్యలకు పరిష్కారం : ఎంపిపి

**చిన్నశంకరంపేట, డిసెంబర్ 26, ప్రభాతవార్త:** గ్రామస్థాయిలో సదస్సులు నిర్వహించి, ప్రజల సమస్యలను నేరుగా విని పరిష్కరించేలా చేయడమే ప్రజా పాలన ముఖ్య ఉద్దేశమని ఎంపీపీ ఆవుల భాగ్యలక్ష్మీరెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రజాపరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన అధికారుల సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రజాపాలనతో గ్రామాలలోని ప్రజల సమస్యలను పరిష్కరించవచ్చన్నారు. రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 28 నుండి జనవరి 6 వరకు ప్రతి గ్రామంలో గ్రామ సభ తరహాలో సమావేశాలను ఏర్పాటు చేయనున్నట్లు ఆమె తెలిపారు. ప్రతి ఒక్కరూ మహాలక్ష్మీ, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకం, ధరఖాస్తులను సమర్పించాలన్నారు. పథకాలను పొందాలనుకునే వారు కుటుంబ యజమాని, ఫోటో,రేషన్ కార్డు, ఆధార్‌కార్డు జిరాక్స్‌లను సమర్పించాలన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి విజయ శేఖర్‌రెడ్డి, ఎంపీడీవో ప్రవీణ్, ఈవో పిఆర్‌డి గణేష్‌రెడ్డి, ఏవో లక్ష్మీ ప్రవీణ్, ఎంపీవో గిరిధర్‌రెడ్డి, వివిధ గ్రామాల ఎంపీటీసీలు సభ్యులు, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, సొసైటి చైర్మన్లు పాల్గొన్నారు.



మంత్రి దామోదర్ రాజనర్సింహాను సన్మానిస్తున్న పీఠాధిపతులు

## వైభవంగా శ్రీదత్త జయంతి ఉత్సవాలు

**-హాజరైన ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా**

**ఝరాసంగం, డిసెంబరు 26, ప్రభాతవార్త:** ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతున్న మండలంలోని బర్దీపూర్‌గ్రామంలోని శ్రీదత్తగిరి ఆశ్రమంలో మంగళవారం శ్రీదత్త జయంతి ఉత్సవాలను వైభవంగా జరుపుకున్నారు. ఉత్సవాలకు హాజరైన వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహాను ఆశ్రమ పీఠాధిపతుల వైరాగ్య శిఖామణి అవదూతగిరి మహారాజ్(అప్పగారు), డాక్టర్ సిద్దేశ్వరమహారాజ్ ఆధ్వర్యంలో పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. ఆశ్రమంలోని జ్యోతిర్లింగాలకు మంత్రి అభిషేకం, పూజా కార్యక్రమాలు నిర్వహించి శత చండీ హోమాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు మంత్రి దామోదర్ రాజనర్సింహా దత్త జయంతి శుభాకాంక్షలు తెలిపారు. దత్తగిరి మహారాజ్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు మంత్రిని శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హన్మంతరావు పాటిల్, ఎంపిపి దేవదాస్, నాయకులు ఉదయ్ శంకర్ పాటిల్, వేణుగోపాల్‌రెడ్డి, జహీరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

**భక్తి శ్రద్దలతో దత్త డోలారోహణం...**

శ్రీదత్తాత్రేయ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని ఆశ్రమంలో ప్రత్యేకంగా అలంకరించిన తొట్టెలలో దత్తాత్రేయ ఉత్సవమూర్తికి మాతృశ్రీ అనసూయమాత ఆధ్వర్యంలో డోలారోహణం వైభవంగా నిర్వహించారు. మహిళలు పాటలు పాడుతూ నిర్వహించిన డోలారోహణం జయంతి ఉత్సవాలకు నిలువుటద్దంగా నిలిచాయి. రాత్రికి ఆశ్రమ ఆవరణలో దీపాలంకరణ కార్యక్రమం వైభవంగా నిర్వహించనున్నట్లు ఆశ్రమ పీఠాధిపతి అవదూత గిరి మహారాజ్ పేర్కొన్నారు.

## ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేలా చూడాలి

**-ప్రజా పాలన సభలో ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి**

**హత్నూర, డిసెంబరు 26, ప్రభాతవార్త:** ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా కృషి చేయాల్సిన అవసరం ప్రజాప్రతినిధులపై ఉందని ఎమ్మెల్యే వాకాటి సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం హత్నూరలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.ప్రజాపాలన గ్రామసభలు ప్రజల అవసరాలు తీర్చే వేదికలుగా ఉపయోగపడాలన్నారు. మండలంలో 38 గ్రామ పంచాయితీలలో గ్రామ సభలు నిర్వహించడానికి మండల స్థాయి అధికారులు మూడుబృందాలుగా ఏర్పడి గ్రామసభలు నిర్వహించనున్నారన్నారు. గ్రామసభలో ప్రజలు అందచేసిన ధరఖాస్తులకు అధికారులు రశీదులు అందచేస్తారన్నారు. గ్రామసభల్లోనే ప్రజలు దరఖాస్తులను అందించేలా చూడాలని సూచించారు. సమావేశంలో ఎంపిపి అధ్యక్షులు నర్సింలు, డిప్యూటీ సీఈఓ, మండల ప్రత్యేక అధికారి స్వప్న, జడ్పీటిసి సభ్యులు ఆంజనేయులు, ఎంపిడిఓ శారదా దేవి, తహసీల్దార్ సంధ్య, ఎంపిటిసి సభ్యులు, సర్పంచ్‌లు, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## గ్రామాలను కప్పేస్తున్న పొగమంచు



పొగమంచు కురుస్తున్న దృశ్యం

**కొల్చారం, డిసెంబర్ 26 ప్రభాతవార్త:** దట్టమైన పొగమంచు గ్రామాలను కప్పేస్తుంది. గత మూడు రోజుల నుండి పొగమంచుతో ఉదయం 9 గంటల దాటినా కూడా సూర్యుడు కనిపంచడం లేదు. చలి భయపడి ప్రజలు ఇంట్లో నుండి భయటకు రాలేకపోతున్నారు. మెదక్-హైదరాబాద్ ప్రధాన రహదారిపై వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతుందన్నారు. ఎదురుగా వస్తున్న వాహనాలు పొగమంచు వల్ల కనిపించకపోవడంతో కొందరు వాహనదారులు రోడ్డు ప్రక్కనే తమ వాహనాలను నిలిపివేసి వేచి చూస్తున్నారు.

## 28 నుంచి ప్రజా పాలన గ్రామ సభలు

**జహీరాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** ఈ నెల 28వ నుంచి జనవరి 6వ తేదీ వరకు మండలంలోని ఆయా గ్రామాల్లోని పంచాయతీలలో ప్రజాపాలన గ్రామసభలను నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ రవీందర్, ఎంపిడిఓ పి సుమతిలు తెలిపారు. 28న ఉదయం చిరాగ్‌పల్లి, మధ్యాహ్నం కొత్తూర్ (బి), 29న ఉదయం బూచినెల్లి, మధ్యాహ్నం అల్గోల్, 30న ఉదయం హుగ్గెల్లి, మధధ్యాహ్నం కాశింపూర్, జనవరి 2న ఉదయం హోతి(బి), మధ్యాహ్నం మల్చెల్మ, 4న ఉదయం హుగ్గెల్లి తండా, రాయిపల్లి (డి), మధ్యాహ్నం బూర్దిపాడ్, తుంకుంట, 5న ఉదయం మల్చెల్మ తండా, లచ్చునాయక్ తండా, మధ్యాహ్నం శేఖాపూర్, షేకాపూర్ తండా, 6న ఉదయం దిడ్గి, అర్జున్ నాయక్ తండా, మధ్యాహ్నం గోవింద్‌పూర్, మదురై తండాలలో ప్రజా పాలన గ్రామ సభలను నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. గ్రామ సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు.

## వైభవంగా దత్తాత్రేయ జయంతి వేడుకలు

**మెదక్ అర్బన్, డిసెంబర్ 26 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలో దత్తాత్రేయ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పౌర్ణమి, దత్త జయంతి సందర్భంగా మంగళవారం స్థానిక బ్రాహ్మణ వీధిలోని శ్రీ ఏకముఖి దత్తాత్రేయస్వామి, నటరాజ్ ఆలయంలోని దత్తాత్రేయస్వామికి ఉదయం అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు దేశాయిపేట పాండురంగ శర్మ ఆధ్వర్యంలో మధ్యాహ్నం దత్త హోమం, పూర్ణాహుతి వేద పండితుల మంత్రోచ్చరణల నడుమ జరిపారు. జయంతి వేడుకల సందర్భంగా ఆలయాల్లో శ్రీ గురుదత్త.. శ్రీ గురుదత్త నామస్మరణ మారుమ్రోగింది. సాయంత్రం దత్తాత్రేయ స్వామి విగ్రహాన్ని పల్లకిలో ప్రధాన వీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.



దత్తహోమం నిర్వహిస్తున్న దృశ్యం



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్లు వెంకటేశ్వర్లు, రమేష్, హాజరైన అధికారులు

# ప్రజాపాలన సభలను కట్టుదిట్టంగా నిర్వహించాలి

- డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు పనిదినాలలో నిర్వహణ
- మహాలక్ష్మీ, రైతుభరోసా, ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి, చేయూత పథకాలకు ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించాలి
- ప్రతి వందకుటుంబాలకు ఒక కౌంటర్ ఏర్పాటుచేయాలి
- ప్రతి దరఖాస్తును స్వీకరించాలి
- అదనపు కలెక్టర్లు వెంకటేశ్వర్లు, రమేష్

**మెదక్ అర్బన్, డిసెంబర్ 26 ప్రభాతవార్త:** జిల్లాలోని ప్రతి గ్రామపంచాయతీలో, మున్సిపల్ వార్డులో ప్రభుత్వ ఆదేశాల మేరకు కట్టుదిట్టంగా ప్రజాపాలన సభలు నిర్వహించి ప్రజల నుంచి మహాలక్ష్మీ, రైతుభరోసా, ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి, చేయూత పథకాలకు సంబంధించిన దరఖాస్తులు పకడ్బందీగా స్వీకరించాలని అదనపు కలెక్టర్లు వెంకటేశ్వర్లు, రమేష్ అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు వెంకటేశ్వర్లు, రమేష్ ప్రజాపాలన గ్రామ,వార్డుసభల నిర్వహణకు తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. అదనపు కలెక్టర్లు వెంకటేశ్వర్లు, రమేష్‌లు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే ప్రభుత్వ అధికారుల బాధ్యత అన్నారు. ప్రజలకు చేరువగా పాలన అదించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని, డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు పని దినాల్లో జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీలలోని ప్రతి వార్డులలో సభ నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని తెలిపారు. ప్రతి మండల పరిధిలో తహశీల్దార్, ఎంపీడీవోల ఆధ్వర్యంలో రెండు బృందాలు ఏర్పాటు చేస్తున్నామని, ప్రతి బృందం రోజుకు రెండు గ్రామాల చొప్పున పర్యటించి, ప్రతి రోజు ప్రతి బృందం ఉదయం 8 నుండి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు రెండు షెడ్యూల్లో గ్రామసభ నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించాలన్నారు. ప్రజాపాలన సభలో పాల్గొనే సిబ్బంది సమయపాలన పాటించాలని ఆదేశించారు. మహాలక్ష్మీ, రైతు భరోసా, చేయూత, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు మొదలగు పథకాలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, ప్రతి గ్రామానికి దరఖాస్తులు ఒక రోజు ముందుగానే వస్తాయని, గ్రామ ప్రజలకు ముందుగానే దరఖాస్తులు అందించాలని, దరఖాస్తుదారులు ముందుగానే దరఖాస్తు నింపుకొని గ్రామసభకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని, గ్రామంలోని నిరక్షరాస్యులకు పంచాయితీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు దరఖాస్తు నింపడంలో సహకరించేలా చూడాలన్నారు. గ్రామ సభల నిర్వహణకు సంబంధించిన షెడ్యూలు అందించడం జరుగుతుందని, ప్రజాపాలన నిర్వహణపై మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించుకొని తీసుకోవాల్సిన చర్యలపై ప్రణాళికలు రూపొందించుకోవాలని, ప్రతి గ్రామ పంచాయతీలో మున్సిపల్, మున్సిపల్ వార్డులో ప్రజాపాలన సభ ఎప్పుడు నిర్వహిస్తున్నామనేది ప్రజలకు తెలియజేయాలని, మున్సిపాలిటీలలో పారిశుధ్య సిబ్బందిచే ప్రచారం చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ప్రజా పాలన సభ నిర్వహణకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని, త్రాగునీరు, కుర్చీలు, అవసరమైన బల్లలు ఏర్పాటు చేయాలని, ప్రతి 100 కుటుంబాలకు ఒక కౌంటర్ ఏర్పాటు చేయాలని, ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులు స్వీకరించాలని, ఆధార్, రేషన్‌కార్డు జత చేసేలా చూడాలన్నారు. వృద్ధులకు, వికలాంగులకు, వీల్‌చైర్ సౌకర్యం కల్పించాలన్నారు. ప్రజాపాలనసభల నిర్వహణకు ఇంచార్జిలను ఏర్పాటు చేయాలని, సిబ్బందికి ముందస్తుగానే విధుల అప్పగిస్తూ ప్రొసీడింగ్స్ జారీ చేయాలని ఆదేశించారు.

అవసరమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. క్షేత్ర స్థాయిలో పనిచేసే సిబ్బంది ప్రజా పాలన సభ నిర్వహణకు సంబంధించి ప్రతి అంశంపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మండల ప్రత్యేక అధికారులు, తహశీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, గ్రామీణ నీటి సరఫరా శాఖ, పంచాయితీ రాజ్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి, గోదాదేవి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న మహిళా భక్తులు

# పట్టణంలో ఘనంగా గోదాదేవి పూజలు

**హాజరైన త్రిదండి చినజీయర్ స్వామి**

**జహీరాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** వికాసతరంగిణి ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని ఆదర్శ నగర్ కాలనీలోని పార్కులో తిరుప్పావై ప్రవచనాలు, గోదాదేవి పూజాకార్యక్రమాలు త్రిదండి దేవనాథ జీయర్‌స్వామి పర్యవేక్షణలో కనుల పండువగా కొనసాగాయి. ఈ సందర్భంగా త్రిదండి జీయర్ స్వామి జ్యోతి ప్రజ్వలన చేసి పూజా కార్యక్రమాలకు ఆంకురార్పణ చేశారు. ఈ సందర్భంగా చిన్న జీయర్ స్వామి ప్రసంగిస్తూ నిత్య జీవితంలో దైవానికి చేయాల్సిన సేవలు భక్తి మార్గంలో ఉండాల్సిన తీరుపై వివరించారు. గోదాపూజలో పాల్గొన్న 250 మంది మహిళా భక్తులకు జీయర్ స్వామి స్వయంగా గోదాదేవి ప్రతిభను అందచేసి ఆశీర్వచనాలు చేశారు. అష్టోత్తర శతనామార్చన దూప దీప నైవేద్యాములు శ్రీ స్వామి చేయించారు. ఉదయం 7.30 గంటలకు పట్టణానికి చెందిన ప్రముఖ వస్త్ర వ్యాపారి అల్లాడి వీరేశం స్వగృహంలో తిరుప్పావై గోదా అ్మవారిక సేవా కాలము నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుడా ఎంఆర్ఎఫ్ టైర్స్ఆర్ నాగన్న, మాజీ మున్సిపల్ చైర్మన్ అల్లాడి నర్సింలు, వికాస తరంగిణి గౌరవ అధ్యక్షులు సాయిరెడ్డి విఠల్‌రెడ్డి, అధ్యక్షులు అల్లాడి వీరేశం, ప్రధాన కార్యదర్శి జె ఉమామహేశ్వర్‌రావు, సభ్యులు వెంకట్‌రెడ్డి, డాక్టర్ శేషగిరిరావు, చితుకుల శ్రీవాణి, ఎస్ విజయలక్ష్మి, గంజి మంజుల, దత్తాత్రేయరెడ్డి, పట్లోల్ల గోపాల్, ల్లాడి సాయిరాం, అరుణ్ కుమార్ దేశ్‌పాండే, న్యాయవాది పాండురంగారెడ్డి, దిగంబర్‌రావు కుల్‌కర్ణి. బిజిగాం సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల మన్ననలు పొందేలా 'ప్రజాపాలన' నిర్వహించాలి

**28 నుంచి జనవరి 6 వరకు ప్రభుత్వ '6 గ్యారెంటీ'లపై అర్జీల స్వీకరణ... కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజల మన్ననలు పొందేలా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అన్నారు. ఈనెల 28 నుంచి జనవరి 6 వరకు ప్రభుత్వ 6 గ్యారెంటీల పథకాలపై ప్రజా పాలన కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి అర్జీలను స్వీకరించనున్న నేపథ్యంలో మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అధ్వర్యంలో అర్డీఓలు, జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లతో జిల్లా కలెక్టర్ ప్రజాపాలన కార్యక్రమంపై నిర్వహణపై శిక్షణ కార్యక్రమం నిర్వహిచారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం వచ్చిన తర్వాత చేపట్టిన మొదటి కార్యక్రమం ప్రజాపాలన అని ప్రజలు ఆనందంగా పాల్గొని ప్రభుత్వ గ్యారెంటీలైన మహాలక్ష్మీ, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్ల, చేయూత పథకాలపై ప్రజలు దరఖాస్తులను అందజేయుటకు అవసరమైన మంచి వాతావరణాన్ని వసతులను కల్పించాలన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులతో సమన్వయ సమావేశ ం నిర్వహించి ప్రజలకు ముందస్తు అవగాహన కల్పించాలన్నారు. పంచాయతీలలో దరఖాస్తుల స్వీకరణకు ఏర్పాట్లు పూర్తి చేయాలని ప్రజా పాలన కార్యక్రమం ప్రారంభానికి ముందు ప్రభుత్వ సందేశాన్ని ప్రజలకు వినిపించాలన్నారు. ప్రతి మండలంలో రెండు టీంలు ఏర్పాటు చేసి ప్రతి టీం రోజు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు, సాయంత్రం 6 గంటల వరకు గ్రామ పంచాయతీలలో ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించాలన్నారు. దరఖాస్తుతో పాటు ఫుడ్ సెక్యూరిటీ కార్డు, ఆధార్‌కార్డును జతపరచాలన్నారు దరఖాస్తుల స్వీకరణకు ప్రతి వంద కుటుంబాలకు ఒక కౌంటర్ చొప్పున గ్రామ పంచాయతీలలో ఏర్పాటు చేయాలన్నారు. మహిళలకు ప్రత్యేకంగా కౌంటర్లను ఏర్పాటు చేయాలన్నారు.రోజువారి దరఖాస్తు వివరాలను జిల్లాస్థాయిలో అందించాలన్నారు. ప్రజాపాలన కార్యక్రమం నిర్వహణపై ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రి కొండా సురేఖ ఈనెల 27న సంగారెడ్డిలో నిర్వహించే సమావేశానికి అర్డీఓలు,తహశీల్దార్లు, ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లు, మండల ప్రత్యేక అధికారులు హాజరుకావాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, డిఆర్ఓ నాగరాజమ్మ, పిడి డిఆర్డీఏ జయదేవ్ అర్యా, డిపిఓ దేవకీదేవి, జడ్పీ సీఈఓ రమేష్, అర్డీఓలు రమేష్, బన్సీలాల్, బెన్‌శాలెం తదితరులు పాల్గొన్నారు.




శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్



సీపీఐ కార్యాలయంలో పార్టీ జెండాను అవిష్కరిస్తున్న మంద పవన్

## పేదల అభ్యున్నతికి రాజీలేని పోరాటం

**సిపిఐ జిల్లా కార్యదర్శి పవన్**

**సిద్దిపేట రూరల్, డిసెంబర్ 26, ప్రభాతవార్త :** పేదలల అభ్యున్నతికై నిరంతరం రాజీలేని పోరాటాలు చేయడమే సీపీఐ లక్ష్యమని ఆపార్టీ జిల్లా కార్యదర్శి మంద పవన్ అన్నారు. జిల్లా కేంద్రంలో మంగళవారం సిపిఐ ఆధ్వర్యంలో 99వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో జెండాను ఆవిష్కరించి ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన, కార్మిక వర్గాల రక్షణ, వారి సమస్యల పరిష్కారానికి సీపీఐ నిరంతరం కృషి చేస్తుందన్నారు. స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొంటూనే రైతులు, బడుగు, బలహీన వర్గాల మహిళలు, కార్మికులు, మధ్య తరగతి ప్రజానీకం కోసం మహోజ్వల పోరాటలు చేసిన చరిత్ర సీపీఐకి ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు కిష్టపురం లక్ష్మణ్, కనుకుంట్ల శంకర్, బన్సీలాల్, అరిఫ్,పిట్ల మల్లేశం, కర్ణల చంద్రం, మిట్టపల్లి సుధాకర్, బెక్కంటి సంపత్, బిక్షపతి, నర్సింహులు,రాజు, ఐలయ్య, రమేష్ పాల్గొన్నారు.

## పేదల పక్షాన నిలబడేదే ఎర్రజెండా

**సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేష్**



పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న సిపిఐ నాయకులు

**హుస్నాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త :** భూమి, భుక్తిలేని పేదల పక్షాన నిలబడేది ఎర్రజెండా అని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేష్ అన్నారు. హుస్నాబాద్‌లోని సిపిఐ 99వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అనభేరి సింగిరెడ్డి అమరుల భవన్‌వద్ద ఎర్రజెండాను ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశంలోని కాన్పూర్‌లో 1925 డిసెంబర్ 26న పురుడు పోసుకున్న సిపిఐ ఎన్నో నిర్బంధాలను, నిషేధాలను తట్టుకుని కుట్ర కేసులు ఎదుర్కుంటూనే దేశ సమగ్రత సమైఖ్యత పరిరక్షణ లౌకికవాదం కాపాడుకునేందుకు పాటుపడిందన్నారు. ఈ నేపథ్యంలో వందలాది మంది కార్యకర్తలు ప్రజా సంక్షేమానికి సమసమాజ నిర్మాణం జరగాలనే కాంక్షతో ప్రాణాలను తృణ ప్రాయంగా అర్పించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అయిలేని సంజీవరెడ్డి, భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు గూడ పద్మ, బిసి హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షుడు ఎగ్గోజు సుదర్శన్‌చారి, నాయకులు నొదిల కుమార స్వామి, ఎండి అక్బర్, ఇంద్రాల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## కేవల్ కిషన్ ఆశయాలకనుగుణంగా ముందుకు వెళదాం

**సిపిఎం జిల్లా నాయకులు పాండ రంగారెడ్డి, నాగేశ్వరరావు**




కేవల్‌కిషన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

**పటాన్‌చెరు, డిసెంబర్ 26, ప్రభాతవార్త:** కేవల్ కిషన్ ఆశయాలకు అనుగుణంగా ముందుకు వెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని సీపీఎం జిల్లా నాయకులు పాండురంగారెడ్డి, నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం పట్టణంలోని శ్రామిక్ భవన్‌లో సీపీఎం పటాన్‌చెరు ఏరియా కమిటీ ఆధ్వర్యంలో ఉమ్మడి మెదక్ జిల్లా కమ్యూనిస్ట్ ఉద్యమ నేత కేవల్ కిషన్ 63వ వర్ధంతి సభను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేవల్‌కిషన్ ఆశయాలకు అనుగణంగా పనిచేయాలన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం, జరుగుతున్న సమయంలో జిల్లాలో పేదలకు కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన భూములు పంచిపెట్టారన్నారు. 1922వ సంవత్సరంలో జన్మించిన కేవల్ కిషన్ హైదరబాద్‌లో ఉన్నత విద్యను అభ్యసించారని, తహసీల్దార్ ఉద్యోగం వచ్చినా, పేదల కోసం కమ్యూనిస్ట్ ఉద్యమాన్ని ముందుండి నడిపించారన్నారు. 1960 సంవత్సరంలో రోడ్డు ప్రమాదంలో చనిపోయాడని, ఇప్పటికీ కేవల్ కిషన్ మరణం సందేహంగానే ఉందన్నారు. ఇప్పటి కేవల్ కిషన్ పేరుతో మెదక్ జిల్లా ప్రాంతంలో జాతరలు జరుగుతాయన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పేదల భూములను పూర్తిగా కొల్లగొట్టిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ నాయకులు ఎన్ శ్రీనివాసరావు, ఎంజివిఎస్ ప్రసాద్, వెంకట్‌రామ్‌రెడ్డి, మూర్తి,ఉదయ్,రాజ్ కుమార్, సదాశివరెడ్డి, ప్రదీప్,మహేష్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదం జరిగింది.. బాధ్యులెవరు ?

**చిన్నశంకరంపేట, డిసెంబర్ 26, ప్రభాతవార్త:** మండల పరిధిలోని సూరారం నుండి చందంపేటకు వెళ్లే ప్రధాన రహదారి ప్రక్కన పెద్ద గుంతను తీసి ఎలాంటి సూచికలు ఏర్పాటు చేయకపోవడంతో సూరారంకు చెందిన కిష్టయ్య ఉదయం ద్విచక్ర వాహనంపై వెళ్తూ ప్రమాదవశాత్తు ఆ గుంతలో పడిపోయాడు. అటుగా వెళ్లిన స్థానికులు గుర్తించి కిష్టయ్యను బయటకు తీసి ఆసుపత్రికి తరలించారు. అసలు ఆ గుంత ఎందుకు తీశారో ఎవరికి తెలువకపోవడం విశేషం.



గుంతలో పడిపోయిన ద్విచక్రవాహనం

## ధర్మకర్తలు అలయ అభివృద్ధికి పాటుపడాలి : తలసాని శ్రీనివాస్ యాదవ్



గణేష్ దేవాలయం అధ్వర్యంలో నిర్వహించిన 2024 క్యాలెండర్‌ను అవిష్కరించిన ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తదితరులు

కంటోన్మెంట్, డిసెంబర్ 26 ప్రభాతవార్త: ధర్మకర్తలు అలయ అభివృద్ధికి పాటుపడాలని మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. సికింద్రాబాద్ స్టేషన్ సమీపంలోని శ్రీగణేష్ దేవాలయం అధ్వర్యంలో రూపొందించిన 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం మారేడ్‌పల్లిలోని తన నివాసంలో అవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంలో అలయాల అభివృద్ధికి ఎంతో కృషి చేసిందన్నారు. అలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి అ సౌకర్యం కలుగకుండా పాలక మండలి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అలయ చైర్మన్ ఓదెల సత్య నారాయణ, మెంబర్లు వినోద్, అశోక్, వజీర్ మోహన్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## కనకదుర్గమ్మ ఆలయంలో అయ్యప్ప స్వాములకు అన్నదానం



బేగంబజార్, డిసెంబర్ 26ప్రభాతవార్త: స్వామి వివేకనందనగర్ కనకదుర్గమ్మ దేవాలయం చైర్మన్, మణికంఠ ఆశ్రమం, ఓం సాయి భజన మండలి వ్యవస్థాపకులు దివంగత ఎం.కిషన్ జ్ఞాపకార్థం అయ్యప్ప స్వాములకు ఆలయంలో అన్నదానం చేశారు. ఆలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కనకదుర్గమ్మ అమ్మవారికి, అయ్యప్పస్వామికి ఆలయ పూజారి సంతోషచార్యులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం దివంగత ఎం.కిషన్ చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి ప్రతినిధి శ్వేత మాట్లాడుతూ తన తండ్రి ఎం.కిషన్ ఆశయ సాధన కొరకు కృషి చేస్తానన్నారు. ప్రతియేటా నిర్వహించే భోనాల ఉత్సవాలు, దసర నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అందరికి సహాయ సహాకారాలను తీసుకుని ముందుకు వెళ్లనున్నట్లు చెప్పారు. కార్తీకమాసంలో అయ్యప్ప స్వామి మాల ధరించి ధీక్షా చేపట్టే స్వాములకు ఏవిధంగా సేవా కార్యక్రమాలు చేపట్టే వారు. అదేవిధంగా తాను కూడా ప్రతి యేటా స్వాములకు సేవా కార్యక్రమాలను చేపట్టనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో హరిజన అభ్యుధయ సంఘం అధ్యక్షులు ఎంపి.సదానంద్, ఆలయకమిటి అధ్యక్షులు పి.నాగేష్, కార్యదర్శి పి.మహేందర్, నవయువకులు కేతాన్, మిర్చి, మణికంఠ ఆశ్రమం స్వాములు ప్రవీణ్‌గురుస్వామి, సిద్దు, లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు. భక్తులకు అన్నదానం చేశారు.

## లాలాపేట్‌లో నేడు వికసిత్ భారత్ సంకల్ప యాత్ర



వివరాలను వెల్లడిస్తున్న బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే మేకల సారంగపాణి

తార్నాక, డిసెంబర్ 26 ప్రభాతవార్త: బిజేపీ సికింద్రాబాద్ అసెంబ్లీ ఆధ్వర్యంలో లాలాపేట్ ప్రొఫెసర్ జయశంకర్ స్టేడియంలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాన్ని బుధవారం ఉదయం నిర్వహిస్తున్నట్లు సికింద్రాబాద్ బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే మేకల సారంగపాణి పేర్కొన్నారు. ఈ మేరకు మేకల సారంగపాణి నాయకులు, కార్యకర్తలతో కలిసి లాలాపేట్ మున్సిపల్ గ్రౌండ్ వద్ద మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ తీసువచ్చిన వివిద సంక్షేమ పథకాలపై ప్రజల్లో అవగాహణ పెంచేందుకు వికసిత్ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు చెప్పారు. సంక్షేమ ఫథకాలైన ఆయుష్మాన్ భారత్ కార్డులు, ఉచిత గ్యాస్ కనెక్షన్లతో పాటు వివిద పథకాలను అర్హులైన వారికి అప్పటికప్పుడే ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందన్నారు. సంక్షేమ పథకాల కోసం దరఖాస్తు చేసుకునే వారు వచ్చి రిజిస్ట్రేషన్ చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డీనేటర్ సుక్క గణేష్ ముదిరాజ్, నాయకులు వెంకటేష్ గౌడ్, నాగేశ్వర్ రెడ్డి, ప్రకాష్ గౌడ్, పోచయ్య యాదవ్, రాము వర్మ, భిక్షపతి యాదవ్, రామకృష్ణ, శ్రీనివాస్ చారి, ఆకుల శ్రీనివాస్, జమ్మికుంట వేణు, కృష్ణమూర్తి, అయ్యప్ప రెడ్డి, అజయ్, గోవర్థన్, మహేష్, ప్రమోద్, ఉపేందర్ యాదవ్, కరుణాకర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## బాలికలు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి



కార్యక్రమంలో పాల్గొన్న కామాటిపుర ఇన్‌స్పెక్టర్ కమాలా కుమార్, అశ్రిత హోం కోఆర్డినేటర్ పర్వతాలు

చార్మినార్, డిసెంబరు 26 ప్రభాతవార్త : బాలికలు కష్టపడి చదవటంతో పాటు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని కామాటిపుర పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కమలా కుమార్ అన్నారు. అశ్రిత కమ్యూనిటీ కేర్ ప్రోగ్రాంలో భాగంగా పాతబస్తీ దూద్ బౌలిలోని అశ్రిత హోంలో జరిగిన కార్యక్రమంలో ఆయన అశ్రిత హోం చిన్నారుల తల్లిదండ్రులకు ఉచితంగా రేషన్ కిట్స్ అందజేశారు. ఈ సందర్భంగా సిఐ కమలా కుమార్ మాట్లాడుతూ బాలికలు మంచి క్రమశిక్షణతో చదివితే తప్పకుండ ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని ఆయన తెలియజేశారు. టిడిపి నాయకులు బి.శ్యాంసుందర్, కమ్యూనిటీ బెస్ట్ కేర్ ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ వి.పర్వతాలతో పాటు పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గ్రేటర్ హైదరాబాద్ మహేంద్ర సంఘం అధ్యక్షుడిగా రేషం మల్లేష్

చిక్కడపల్లి, డిసెంబరు 26 ప్రభాతవార్త: గ్రేటర్ హైదరాబాద్ మహేంద్ర సంఘం అధ్యక్షుడిగా బిఆర్ఎస్ సీనియర్ నేత రేషం మల్లేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బాగ్‌లింగంపల్లిలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో రేషం మల్లేష్‌ను విఎస్టీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు, మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఘనంగా సత్కరించి అభినందించారు. మొదటిసారిగా సంఘానికి అధ్యక్షుడిగా ముషీరాబాద్ నుంచి ఎన్నిక కావడం విశేషం. మహేంద్ర సంఘం అభివృద్ధికి రేషం మల్లేష్ ఎంతో కృషి చేశారని, ఆయన చేసిన కృషి ఫలితంగానే నగర అధ్యక్షుడిగా రాష్ట్ర నాయకత్వం ఎంపిక చేసిందని శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా జరిగిన సన్మాన కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నేతలు సిరిగిరి శ్యామ్, సిరిగిరి కిరణ్, కల్వగోపి, బాలరాజ్‌గౌడ్, రమేష్, సత్యనారాయణ, వెంకటేష్, రాజేష్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## పద్యనాటకానికి జవసత్వాలు నింపాలి : మండలి బుద్ధప్రసాద్



ఆనంద్‌కు స్వర్ణకంకణ సత్కారం గావిస్తున్న బుద్ధప్రసాద్, ఆంజనేయరెడ్డి

రవీంద్రభారతి, డిసెంబరు 26 ప్రభాతవార్త : అమెరికాలో తెలుగుభాష, సంస్కృతి, కళల పరిరక్షణకు విశేష కృషిచేస్తున్న డా. కూచిభొట్ల ఆనంద్‌కు రవీంద్రభారతి ప్రధాన మందిరంలో ఘనంగా ఆత్మీయ స్వర్ణకంకణ సత్కారం ప్రముఖుల చేతులమీదుగా గావించారు. తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో గుమ్మడి గోపాలకృష్ణ ఫౌండేషన్ 3వ వార్షికోత్సవ వేడుకను పురస్కరించుకొని ముందుగా శ్రీసత్యసాయి కళానికేతన్, హైదరాబాద్ సమర్పణలో డిజిటల్ టెక్నాలజీతో శ్రీనాథుడు పద్యనాటకం 108వ ప్రదర్శన ఆకెళ్ళ రచన, కళారత్న గుమ్మడి గోపాలకృష్ణ శ్రీనాథుడుగా, డా. కూచిభొట్ల ఆనంద్ ప్రౌఢ దేవరాయలు ముఖ్యపాత్రల్లో అద్భుతంగా పోషించగా విచ్చేసి అశేష నాటకప్రియులు, ఔత్సాహిక ప్రేక్షకులను ఎంతగానో అలరించి మంత్రముగ్ధులను చేసింది. ప్రదర్శనానంతరం చెన్నూరి ఆంజనేయరెడ్డి సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏపి పూర్వ ఉపసభాపతి డా. మండలి బుద్ధప్రసాద్ విశిష్ట అతిథులు ఎల్వీ సుబ్రహ్మణ్యం, డా. కె.కృష్ణయ్య, డా. మూల్పూరి వెంకటరావు, అరవా రామకృష్ణ, డా. మహ్మద్‌రఫీ, డా. కళాజనార్దన్‌మూర్తి, దైవజ్ఞశర్మ, ఆచార్య ఎస్వీ సత్యనారాయణ, వి.సతీష్ తదితరులతో కలిసి డా. కూచిభొట్ల ఆనంద్‌కు స్వర్ణకంకణధారణ కావించి ఘనంగా ఆత్మీయసత్కారం చేసి మాట్లాడుతూ మారుతున్న సాంకేతికత ను పుణికిపుచ్చుకొంటూ పద్యనాటకరంగంలో ఆధునీకరించాల్సిన అసరముందని, గుమ్మడి గోపాలకృష్ణ ఆదిశగా ప్రదర్శనలు కావించడం హర్షదాయకమని కొనియాడారు. చివరిగా ఉభయ తెలుగురాష్ట్రాలకు చెందిన నిరుపేద వృద్ధకళాకారులు పలువురికి ఒక్కొక్కరికి 10వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించారు.

## గోపన్‌పల్లిలో అక్రమ నిర్మాణాలు నేలమట్టం



అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేస్తున్న రెవెన్యూ సిబ్బంది

గచ్చిబౌలి, డిసెంబరు 26 ప్రభాతవార్త : హైటెక్ మండలం శేరిలింగంపల్లిలో కబ్జా కట్టడాలపై అధికారులు చర్యలు చేపట్టారు. మండల పరిధిలోని గోపన్‌పల్లిలో అక్రమార్కులు ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలను మంగళవారం కూల్చివేశారు. శేరిలింగంపల్లి మండల పరిధిలోని గోపన్‌పల్లి సర్వే నెంబరు 34లో గల ప్రభుత్వ స్థలంలో గతకొంత కాలంగా ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి పలువురు గదులు, తాత్కాలిక నిర్మాణాలు చేపట్టారు. ఈ విషయమై సమాచారం అందుకున్న ఉన్నతాధికారులు అక్రమ కట్టడాల మీద చర్యలకు ఆదేశించారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో మండల రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ రాము ఆధ్వర్యంలో మంగళవారం సిబ్బంది కూల్చివేతలు చేపట్టారు. సర్వే నెంబరు 34 పరిధిలో గోపన్‌పల్లి రంగనాథ స్వామి దేవాలయం గుట్టను ఆక్రమించి చేపట్టిన 5 గదులను, పాక్షిక నిర్మాణాలను, పలు బేస్‌మెంట్లు, ప్రహరీగోడలను నేలమట్టం చేశారు. జెసిబి సహాయంతో ప్రభుత్వ స్థలంలో వెలసిన కట్టడాలను మొత్తం కూల్చివేశారు. ఈ సందర్భంగా రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ రాము మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవని, ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని తేల్చి చెప్పారు. సర్వే నెంబరు 34లో చేపట్టిన నిర్మాణాలను కూల్చివేయడంతో పాటు ప్రభుత్వ స్థలం సూచించే బోర్డులు ఏర్పాటు చేయడం జరిగిందని, మరోసారి సదరు స్థలం కబ్జాకు పాల్పడితే బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఇందిరమ్మ రాజ్యంలో అందరికి న్యాయం జరుగుతుంది: మల్లు రవి



మల్లు రవిని సత్కరిస్తున్న చొప్పరి బాలకృష్ణ

సైఫాబాద్, డిసెంబరు 26 ప్రభాతవార్త: గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కృషి చేసిన వారికి ఇందిరమ్మ రాజ్యంలో ప్రాధాన్యత లభిస్తుందని టి-పిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు డాక్టర్ మల్లు రవి స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ విజయం కోసం తోడ్పాటు ఇచ్చిన రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా, ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ, ఇతర ప్రజా సంఘాలకు చెందిన నాయకులకు ప్రభుత్వం, సిఎం రేవంత్‌రెడ్డి తగిన గుర్తింపు ఇస్తారని ఆయన హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిన సందర్భంగా మంగళవారం పీపుల్స్ ఎడ్యుకేషన్ హాల్‌లో తనకు జరిగిన అభినందన సభలో మల్లు రవి ప్రసంగించారు. ఈ సభకు ఆర్‌పిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ చొప్పరి బాలకృష్ణ అధ్యక్షత వహించారు. మల్లు రవి మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని, ప్రభుత్వం సామాజిక న్యాయం పాటిసు_ందన్నారు. ఆల్ ఇండియా రాష్ట్రీయ దళిత సేన జాతీయ చైర్మన్, సీనియర్ జర్నలిస్టు జె.బి.రాజు, ఆర్‌పిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి బి.మహేష్‌బాబు మాట్లాడుతూ నియంతపాలనపై యుద్ధభేరీ మ్రోగించిన ఆర్‌పిఐ, ఇండియన్ ప్రజా కాంగ్రెస్‌లను అభినందించారు.

ఐపిసి అధ్యక్షుడు డాక్టర్ కె.బి.శ్రీధర్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గోల్లపల్లి దయానందరావు, దళిత సేన రాష్ట్ర అధ్యక్షుడు గంటా మల్లేష్, మహిళా విమోచన సమితి అధ్యక్షురాలు చిత్రా శేఖరన్ ప్రసంగిస్తూ కాంగ్రెస్ పార్టీ విజయం కోసం మల్లు రవి అన్ని వర్గాలను, పార్టీలను, కార్మిక సంఘాలను ఏకం చేసి విజయపథంలో నడించారని కొనియాడారు. బాలకృష్ణ మాట్లాడుతూ ఆర్‌పిఐ 65 నియోజకవర్గాలలో ప్రచారం చేసి కా ంగ్రెస్ పార్టీ విజయం కోసం తోడ్పడిందన్నారు. మల్లు పిలుపుపై తామంతా అన్ని సామాజిక వర్గాలను సమీకరించి నియంత పాలనకు వ్యతిరేకంగా సామాజిక న్యాయం కోసం సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వాన్ని, లౌకికవాదం తెలియజేడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎన్ భాషా, సుజీగౌడ్, కె.జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## దేశ స్వాతంత్య్ర సాధనలో సిపిఐ చేసిన పోరాటాలు అమోఘం

### సిపిఐ జిల్లా నాయకులు పుస్తకాల నర్సింగ్‌రావ్



నార్సింగి మున్సిపాలిటీలో సిపిఐ పార్టీ 99వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను జరుపుకుంటున్న ఆ పార్టీ నాయకులు

నార్సింగి, డిసెంబర్ 26 ప్రభాతవార్త : దేశ స్వాతంత్య్ర సాధన కోసం సిపిఐ చేసిన పోరాటాలు అమోఘమని ఆ పార్టీ రంగారెడ్డి జిల్లా నాయకులు పుస్తకాల నర్సింగ్‌రావ్ పేర్కొన్నారు. మంగళవారం నార్సింగి మున్సిపల్ పరిధిలో సిపిఐ 99.వ, ఆవిర్భావ వేడుకలు సీనియర్ నాయకులు శంకరయ్య, ఎస్.మల్లేష్‌ల నాయకత్వంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన నర్సింగ్ రావ్ పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం వారు మాట్లాడుతూ 26.డిసెంబర్ 1925.లో సిపిఐ పార్టీని ప్రారంభించడం జరిగిందని, భారతదేశానికి స్వాతంత్ర్యంను తీసుకు రావడమే ధ్యేయంగా సిపిఐ పని చేసిందన్నారు. స్వాతంత్ర్యం అనంతరం సమ సమాజ స్థాపన కోసం, పీడిత ప్రజలు, కార్మికులు, కర్షకుల పక్షాన నిలబడి అధికార పార్టీని నిలదీస్తుందన్నారు. భూమి కోసం, భుక్తి కోసం, కార్మికుల హక్కుల కోసం అనేక ఉద్యమాలు చేసిందని గుర్తు చేశారు. ప్రజా ఉద్యమాలు చేసిన అనేకమంది సిపిఐ నాయకులు అధికార పార్టీ నాయకుల దాష్టికానికి బలైయ్యారని తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాటంలో 4.వేల మంది కమ్యూనిస్టు కార్యకర్తలు తమ ప్రాణాలను వదిలి, నిజాం నిరంకుశ పాలనకు అంతం పలికారన్నారు. దేశంలో ఎన్ని పార్టీలు వచ్చినా ప్రజల తరపున పోరాడేది మానరతం ఎర్ర జెండాలున్న కమ్యూనిస్టులు మాత్రమేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు బాబురావు, స్వామి, సురేష్, శ్రీను, బిఒపతి, రమేష్, నరేష్, నర్సింలు, రాఘువేంద్రరావ్, ప్రవీణ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తా

కెపిహెచ్‌బి కాలనీ, డిసెంబర్ 26, ప్రభాతవార్త : నూతనంగా నిర్మిస్తున్న దేవాలయం అభివృద్ధికి తనవంతు పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పేర్కొన్నారు. ఫతేనగర్ డివిజన్ బిజెపి భరోసాయాత్ర (పాదయాత్ర) నిర్వహించిన సమయంలో వడ్డేపల్లి రాజేశ్వరరావు ఇచ్చిన హామీలో భాగంగా స్థానికుల ఆధ్వర్యంలో చేపడుతున్న షెడ్డు నిర్మాణ పనులను మంగళవారం రాజేశ్వర రావు పరిశీలించారు. నిర్మాణ పనులు, దేవాలయంలో చేపట్టవలసిన అభివృద్ధి పనులను అడిగి తెలుసుకున్నారు. దేవాలయానికి ఎల్లప్పుడు తనవంతు సహకారం అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు నాగేష్, సాయిలు యాదవ్, విజయ్ భాస్కర్‌రెడ్డి, వెంకటేష్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, మల్లేష్ యాదవ్, మల్లేష్, శివరెడ్డి, రాజేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### అయ్యప్ప శరణుఘోషతో మారుమ్రోగిన బాగ్‌లింగంపల్లి

చిక్కడపల్లి, డిసెంబరు 26 ప్రభాతవార్త: స్వామి అయ్యప్ప శరణుఘోషతో మంగళవారం బాగ్‌లింగంపల్లి ప్రాంతం మారుమ్రోగింది. ప్రకాశ్ గురుస్వామి, మణికంఠ గురుస్వామి ఆధ్వర్యంలో జరిగిన స్వామి అయ్యప్ప పడిపూజా కార్యక్రమం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా పూజా కార్యక్రమంలో పాల్గొన్న అయ్యప్ప స్వాములను అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## అయ్యప్పస్వాములకు నిత్య ఆల్పాహారం

చిక్కడపల్లి, డిసెంబరు 26 ప్రభాతవార్త: గాంధీనగర్ డివిజన్‌లోని ఎస్పార్టీ నల్లపోచమ్మ శ్రీ ఉప్పలమ్మ దేవాలయంలో బండారు గురుస్వామి ఆధ్వర్యంలో మంగళవారం అయ్యప్పస్వాములకు నిత్య ఆల్పాహారం ఏర్పాటు చేసే కార్యక్రమాన్ని స్థానిక కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్ హాజరై ప్రారంభించి ప్రసంగించారు. డిసెంబరు 22న ప్రారంభమైన ఈ కార్యక్రమం 31వ తేదీ వరకు ప్రతిరోజు రాత్రి ఎనిమిదిన్నర గంటల నుంచి పదిన్నర గంటల వరకు కొనసాగుతుందన్నారు. అయ్యప్ప స్వాములంతా ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. కార్యక్రమంలో బిజెవైఎం పూర్వ జిల్లా అధ్యక్షుడు ఎ.వినయకుమార్, నేతలు సిహెచ్.యాదగిరి, బాలమురళీ, వై.యాదగిరి, సిద్దార్థ, సాయికృష్ణ, వెంకటేష్, సాయిరామ్ తదితరులు పాల్గొన్నారు.



## ఉజ్జయినీ మహాకాళీ ఆలయంలో చండీ హోమం

బేగంపేట డిసెంబరు 26, ప్రభాతవార్త : సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ దేవాలయంలో పౌర్ణమి సందర్భంగా మంగళవారం చండీ హోమం నిర్వహించారు. ఉదయం గం 9.30నిలకు చండీ హోమం ప్రారంభమైంది. చండీ హోమం వేద పండితులు వేణుమాధవ శర్మ నేతృత్వంలో ఆలయ అర్చకులు నిర్వహించారు. ఈ హోమం కార్యక్రమంలో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులకు తీర్థ ప్రసాదాల వితరణ చేసారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డు మెంబర్లు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## సారస్వత పరిషత్తు బాలలకథా సంకలనాలకు కథలు ఆహ్వానం

నాంపల్లి, డిసెంబరు 26 ప్రభాతవార్త : తెలంగాణ సారస్వత పరిషత్తు ప్రతిష్టాత్మకంగా వెలువరిస్తున్న బాల సారస్వతం బాలసాహిత్య పరంపరలో త్వరలో ప్రచురించనున్న బాలలకథాసంకలనాల కోసం కథలను ఆహ్వనిస్తున్నట్లు పరిషత్తు అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి, ప్రధాన కార్యదర్శి డా. జె.చెన్నయ్య పత్రికా ప్రకటనలో కోరారు. బాలల మూర్తిమత్వ వికాసం, పర్యావరణ పరిరక్షణ, కుటుంబ బాంధవ్యాలు, మానవతా, నైతిక విలువలు, శాస్త్రీయ దృక్పథం, మాతృభాషా సంస్కృతకులపట్ల అభిమానం వంటి అంశాలు కథావస్తువుగా ఎ4 సైజులో ఒకటరిన్నర పేజీకి మించకుండా టైప్‌చేసి పంపాలి. సొంత రచన, కొత్త కథ అయి ఉండాలి. అత్యంత సరళమైనశైలిలో ప్రామాణిక భాషలో వ్రాయాలి. ఒకరు ఒకటికంటే ఎక్కువ కథలు పంపవచ్చునని, కథపై పేరు, చిరునామా వ్రాయవద్దని, ఉత్తమ కథలకు బహుమతులుంటాయని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## బసవతారకం ఆసుపత్రి సిఈవోగా డా. కూరపాటి కృష్ణయ్య



డా.కురుపాటి కృష్ణయ్యను అభినందిస్తున్న చైర్మన్ నందమూరి బాలకృష్ణ, ట్రస్ట్‌సభ్యులు

హైదరాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త: బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ నూతన ముఖ్యకార్యనిర్వాహణాధికారి(సిఈవో)గా డా.కూరపాటి కృష్ణయ్య నియమితులయ్యారు. ఈమేరకు మంగళవారం ఆసుపత్రిలో చైర్మన్ నందమూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా 40ఏళ్లపాటు వైద్యరంగంలో ఎంతో అనుభవజ్ఞుడుగా పేరెన్నిక కలిగిన అర్థోపెడిక్ సర్జన్ డా.కె.కృష్ణయ్య గతంలో మెడిసిటి సిఈవోగా పనిచేశారు. ఈసందర్భంగా బాధ్యతలు స్వీకరించిన డా.కృష్ణయ్యను చైర్మన్ నందమూరి బాలకృష్ణ నేతృత్వంలోని ట్రస్టుబోర్డు సభ్యులు ఆహ్వానిస్తూ ఆరోగ్యసేవల రంగంలో ఆయన సేవలను గుర్తుచేసుకున్నారు. ఈకార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు జెఎస్ఆర్ ప్రసాద్, ఎం.భరత్, డా.నోరి దత్తాత్రేయ, ఆ.పోలవరపు రాఘవారావు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా ఫెయిత్ బాప్టిస్టు చర్చి ఆన్వల్ స్పోర్ట్స్ వేడుక



క్రీడా పోటీల్లో పాల్గొన్న ఫెయిత్ బాప్టిస్ట్ చర్చ్ సభ్యులు

తార్నాక, డిసెంబర్ 26 ప్రభాతవార్త: తార్నాకలోని ఫెయిత్ బాప్టిస్టు చర్చి ఆధ్వర్యంలో మంగళవారం లాలాపేట్ మున్సిపల్ గ్రౌండ్‌లో క్రిస్మస్ సందర్భంగా ఆన్వల్ స్పోర్ట్స్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ స్పోర్ట్స్ సంధ్భరంగా క్రికెట్, వాలిబాల్, ఖోఖో, లెమన్ స్పూన్‌తో పాటు నిర్వహించిన వివిద రకాల పోటీలల్లో చర్చిప్రతినిధులు ఎంతో ఉత్సాహంగా ఆడారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ గత 3 సంవత్సరాలుగా క్రిస్మస్ తరువాత రోజున క్రీడలను నిర్వహిస్తామని చెప్పారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి జనవరి 1న భహుమతులను అందజేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్లు దయానంద్, ప్రశాంత్, విజయ్, ముఖ్య కార్యనిర్వాహకురాలు టీనా ప్రశాంత్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## కుటుంబ సభ్యుల చెంతకు కిడ్నాపైన చిన్నారి

### పద్దెనిమిది నెలల చిన్నారిని కిడ్నాప్ చేసిన తల్లి, కూతురు అరెస్ట్



చిన్నారిని కటుంబ సభ్యులకు అప్పగిస్తున్న దక్షిణ మండలం డిసిపి సాయి చైతన్య

చార్మినార్, డిసెంబరు 26 ప్రభాతవార్త : హైదరాబాద్ పాతబస్తీ కిషన్‌బాగ్ పార్కు ఆవరణలో 18 నెలల చిన్నారిని కిడ్నాప్ చేసిన తల్లితో పాటు కూతురిని బహదూర్‌పుర పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. కిడ్నాప్ జరిగిన కొద్ది గంటల వ్యవధిలోనే పోలీసులు కిడ్నాప్‌కు గురైన చిన్నారిని తిరిగి కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను దక్షిణ మండలం డిసిపి సాయి చైతన్య, ఫలక్‌నుమా ఎసిపి సుధాకర్‌తో కలిసి నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. లంగర్ హౌస్ ప్రాంతానికి చెందిన ఫర్వీన్, షఫీక్‌లు భార్యా భర్తలు. కాగా సోమవారం ఫర్వీన్ తన 18 నెలల కుమార్తె సాల్వియాతో కలిసి కిషన్‌బాగ్‌లో ఉంటున్న తల్లి వద్దకు వచ్చింది. మధ్యాహ్నాం మూడు గంటల సమయంలో ఫర్వీన్ మరి కొంత మందితో కలిసి కిసన్‌బాగ్ పార్కును తిలకించటానికి వచ్చింది. షర్వీన్ పార్కు ప్రవేశ టిక్కెట్ తీసుకోవటానికి వెళ్లింది, తిరిగి వచ్చి చూడగా తన కుమార్తె సాల్వియా కనిపించ లేదు. కాగా పాతబస్తీ కిషన్‌బాగ్‌లోని మహమూద్‌నగర్‌కు చెందిన నసీం బేగం కూతురైన అయేషాబేగంకు నవాబ్ సాహెబ్‌కుంటకు చెందిన ఓ వ్యక్తితో 2012లో వివాహం జరిగింది. సంతానం లేకపోవటంతో అయేషా బేగం ఎవరినైనా పిల్లలను పెంచుకుందామన్న విషయాన్ని తల్లి నసీంబేగంతో చెప్పింది. ఫర్వీన్ పార్కు టిక్కెట్ తీసుకోవటానికి వెళ్లిన సమయంలో నసీం బేగం పదె_నిమిది నెలలు చిన్నారిని అక్కడ నుంచి తీసుకుని తన కూతురికి అప్పగించింది. రాత్రి ఏడు గంటల సమయంలో సాల్వియా కనిపించటం లేదంటూ ఫర్వీన్ కుటుంబ సభ్యులు బహదూర్‌పుర పోలీసులకు ఫిర్యాదు చేశారు.

పోలీసులు సిసి కెమెరాలు ఆధారంగా పాతబస్తీ తాడ్‌బన్ చౌరస్తా వద్ద సోమవారం రాత్రి బాలికను కిడ్నాప్ చేసిన నసీం బేగం, అయేషా బేగంలను అదుపులోకి తీసుకున్నారు. తల్లీ కూతురు వద్ద నుంచి పోలీసులు పద్దెనిమిది నెలల చిన్నారిని స్వాధీనం చేసుకుని ఫర్వీన్ కుటుంబ సభ్యులకు అప్పగించారు. బహదూర్‌పుర పోలీసులు బాలికను కిడ్నాప్ చేసిన తల్లి నసీం బేగం, కూతురు అయేషాబేగంను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఫిర్యాదు అంద జేసిన నాలుగు గంటల వ్యవధిలోనే కిడ్నాప్ కేసును చేధించినందుకు దక్షిణ మండలం డిసిపి సాయి చైతన్య బహదూర్‌పుర డిఐ శ్రీశైలం, ఎస్ఐ శ్రీకాంత్, పోలీస్ సిబ్బంది నాగరాజు, రాఘవేంద్ర, శ్రావణ్ కుమార్‌లను అభినందించారు. ఈ సందర్భంగా దక్షిణ మండలం డిసిపి సాయి చైతన్య మాట్లాడుతూ తల్లిదండ్రులు బయటకు వెళ్ళే సమయంలో తమ పిల్లలను జాగ్రత్తగా చూసు కోవాలని కోరారు. బహదూర్‌పుర పోలీసులు ఈ కేసును దర్యాప్తు చేస్తున్నారు.



గ్యాస్ ఏజెన్సీ ముందు బారులు తీరిన ప్రజలు

## గ్యాస్ ఏజెన్సీ కేంద్రాల వద్ద బారులు...!

### ఈకెవైసి విషయంలో స్పష్టత ఇవ్వని అధికారులు...

**హుస్నాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త :** గ్యాస్ ఏజెన్సీ కేంద్రాల వద్ద ప్రజలు బారులు తీరుతూ తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గ్యాస్ కనెక్షన్ ఈకెవైసి విషయంలో ఈనెల చివరినాటికి గడువు ముగుస్తుండడం తో సోమవారం హుస్నాబాద్‌లోని ఇండియన్ ఆయిల్(ఇండెన్) వాయుపుత్ర గ్యాస్ ఏజెన్సీ వద్ద వినియోగదారులు భారీగా బారులుతీసి కనిపించారు. ఈ ఈకెవైసి విషయంలో ఇంటింటికి వెళ్లే గ్యాస్ డెలివరీ బాయ్స్ వినియోగ దారుల ఇంటి వద్దనే ఈకెవైసీ చేస్తారని కొంతమేరకు ప్రచారం జరుగుతు న్నప్పటికీ అధికారులు ప్రజలకు ఎలాంటి స్పష్టత ఇవ్వక పోవడంతో గడువు ముగిసాక సబ్సిడి వస్తుందో రాదో అనే భయంతో చుట్టు పక్కల గ్రామాల నుండి వచ్చి లైన్‌లో నిలబడినట్లు ప్రజలు తమగోడును వెళ్లబోసు కుంటున్నారు. గ్రామీణ ప్రాంతాలలో సర్పంచ్‌లకు ఈకెవైసి విషయంలో స్పష్టత దొరకడం లేదని అందువల్లే ప్రజలు ఇబ్బందులకు గురికావాల్సి వచ్చినట్లు స్పష్టమౌతుంది. ఇదిలా ఉండగా వచ్చిన వినియోగదారుల గ్యాస్ ఈకెవైసి చేసేందుకు ఇంటర్‌నెట్‌వర్క్ సమస్యవల్ల కొంతమేరకు అలస్యమై నట్లు తెలుస్తోంది. ఈ విషయంపై గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకుల వివరణ కోరగా ప్రజలు వదంతులను నమ్మి మోసపోవద్దని, ఈకెవైసి గడువు మరించే పెంచే అవకాశాలు ఉన్నాయని అలా జరగని పక్షంలో గ్రామాలలో ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేసి తామే ఈకెవైసి చేస్తామన్నారు. ఈ విషయంలో ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

## ఆత్మరక్షణకు తైక్వాండో దోహదం

### తైక్వాండో జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రాంమోహన్



విజేతలకు బెల్టులు, ధృవీకరణ పత్రాలు అందజేస్తున్న రాంమోహన్

**సిద్దిపేట రూరల్, డిసెంబర్ 26, ప్రభాతవార్త :** సిద్దిపేట ఐఎంఎ హాల్ లో జిల్లా తైక్వాండో అసోసియేషన్ అధ్వర్యంలో నిర్వహించిన తైక్వాండో కలర్ బెల్ట్ ప్రమోషన్ టెస్ట్‌లో వంద మంది విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు జిల్లా తైక్వాండో కార్యదర్శి రాచకొండ శ్రీనివాస్ తెలిపారు. తైక్వాండో గెలుపొందిన విద్యార్థులకు బెల్టులు, ధృవీకరణ పత్రాలు అందజేసినట్లు తెలిపారు. కార‍్యక్రమానికి జిల్లా తైక్వాండో అధ్యక్షులు డాక్టర్ రాంమోహన్, బెల్టు ఎగ్జామ్ పరిశీలకులుగా మణిపూర్ రాష్ట్రానికి చెందిన మాస్టర్ హేమంత్‌లు వ్యవహిరించినట్లు తెలిపారు. జిల్లా తైకా ్వండో అధ్యక్షులు డాక్టర్ రాంమోహన్ మాట్లాడుతూ తైక్వాండో నేర్చుకోవడం వలన మానసిక ఒత్తిడి నుంచి విముక్తి లభిస్తుందన్నారు. శారీరక ధృడత్వం అలోచన శక్తి పెరగుతుందన్నారు. అత్మరక్షణకు అత్మ ధైర్యానికి తోడ్పతుందని ప్రతి ఒక్కరూ తైక్వాండో నేర్చువాలన్నారు.

## గ్రామీణా క్రీడాకారులు జాతీయస్థాయికి ఎదగాలి

### ఎంపిటిసిల రాష్ట్ర నాయకుడు దేవి రవీందర్



లకుడారంలో క్రీడకారులకు నెట్ కోర్టును ఏర్పాటు చేయించిన రవీందర్

**కొండపాక, డిసెంబర్ 26, ప్రభాతవార్త :** గ్రామీణా క్రీడకారులు పట్టణ ప్రాంతాల క్రీడకారులకు ధీటుగా ఆటల్లో రాణించి జాతీయస్థాయికి ఎదగా లని వైస్ ఎంపిపి, రాష్ట్ర ఎంపిటీసీల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీం దర్ సూచించారు. మంగళవారం కుకునూరుపల్లి మండలం లకుడారం గ్రామానికి చెందిన వాలీబాల్ క్రీడకారులు వైస్ ఎంపిపిని కలిసి నెట్ కోర్టును ఏర్పాటు చేయాలని కోరాగా, స్పందించిన ఆయన వారి కోరిక మేరకు రూ॥ 20 వేల వ్యయంతో నెట్ కోర్టును ఏర్పాటు చేయించారు. యువత చదువుతో పాటు క్రీడల్లోను ఎదగలన్నారు. క్రీడలు మానసీక ఉల్లాసానికి ఉపయోగ పడతాయని తెలిపారు. క్రీడల్లో రాణించిన యువతకు ఉద్యోగాల్లో సైతం ఆవకాశలు లభిస్తాయన్నారు. కార్యక్రమంలో గ్రామ యువకులు, క్రీడకారులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా దత్త పూర్ణిమ



సాయిబాబ ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

**చిన్నశంకరంపేట, డిసెంబర్ 26, ప్రభాతవార్త:** పట్టణంలోని షీర్డి సాయిబాబ ఆలయంలో దత్తపూర్ణిం సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం అభిషేకం నిర్వహించిన స్వామి వారి చాయా చిత్రపటాన్ని ఊరేగించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు జాల శ్యామ్, దర్జీ శివుడు, కమిటి సభ్యులు అనిత, వనజ, వాణి, భారతి, వెంకటమ్మ, పెంటమ్మ, దత్తు, రాంలు, రాధకిషన్, నాయకులు సర్పంచి దయానంద్, మాజీ సర్పంచి శ్రీమాన్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, సత్యనారాయణరెడ్డి, లక్ష్మణ్‌గౌడ్, గంగా నరేందర్, రంగారవు, గుడ్డు, మనోజ్, పడాల సిద్ది రాములు, సురేందర్, ఆకుల నాగరాజ్, ఎల్లబోయిన బాబు పాల్గొన్నారు.

## మెదక్ చర్చికి తగ్గని భక్తుల తాకిడి

### -ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న భక్తులు

**మెదక్ అర్బన్, డిసెంబర్26 ప్రభాతవార్త:**

మెదక్ పట్టణంలోని సీఎస్ఐ చర్చి మంగళవారం భక్తులతో కిటకిటలాడింది. వివిధ ప్రాంతాల నుండి పెద్దఎత్తున తరలివచ్చిన ప్రజలు ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. బిషప్ పద్మారావు భక్తులకు వాక్యోపదేశం చేశారు. బాక్సింగ్ డే సందర్భంగా స్థానిక సహాయక గురువు రెవరెండ్ డేవిడ్ రిచర్డ్, సంఘ నాయకులు గంట సంపత్, సువన్ డగ్లస్, శాంసన్ సందీప్, గెలెన్, నోబుల్‌సన్, దేవ ప్రకాష్, జోసఫ్ శాంతి కుమార్, సుశీల్ కుమార్ తదితరులు కేక్ కట్ చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అధికారులు ఏర్పాట్లు చేశారు. జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహిస్తున్నారు.

# ప్రజాపాలన సభను పకడ్బంధీగా నిర్వహించాలి



మాట్లాడుతున్న మండల ప్రత్యేక అధికారి నాగరాజు

**కొల్చారం, డిసెంబర్ 26 ప్రభాతవార్త:** అధికారులు, ప్రజాప్రతినిధులు సమిష్టి కృషితో ప్రజాపాలన కార్యక్రమాన్ని పకడ్బంధీగా నిర్వహించాలని కొల్చారం మండల ప్రత్యేక అధికారి నాగరాజు అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన కొల్చారంలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజాపాలన కార్యక్రమంపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల ప్రత్యక అధికారి నాగరాజు మాట్లాడుతూ ఈ నెల 28 నుండి జనవరి 6 వరకు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో విడతల వారీగా ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. తహాశీల్దార్, ఎంపీడీవోల ఆధ్వర్యంలో రెండు బృందాలు ఏర్పాటు చేస్తామని, ప్రతి బృందం రోజుకు రెండు గ్రామాల చొప్పున పర్యటించి, ప్రతి రోజు ప్రతి బృందం ఉదయం 8 నుండి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు రెండు షెడ్యూల్లో గ్రామసభ నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తారన్నారు. ప్రజాపాలన సభలో పాల్గొనే సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. మహాలక్ష్మి, రైతు భరోసా, చేయూత, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇళ్ల మొదలగు పథకాలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, ప్రతి గ్రామానికి దరఖాస్తులు ఒక రోజు ముందుగానే వస్తాయని, గ్రామ ప్రజలకు ముందుగానే దరఖాస్తులు అందించాలని, దరఖాస్తుదారులు ముందుగానే దరఖాస్తు నింపుకొని గ్రామసభకు వచ్చేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గణేష్‌రెడ్డి, ఎంపీవో నర్సింలు, మండల విద్యాధికారి నీలకంఠం, మండల వ్యవసాయ అధికారి శ్వేతకుమారి, సర్పంచులు విష్ణువర్ధన్‌రెడ్డి, తిరుణగారి గోదావరి వెంకటరాములు, కరెంటు ఉమా రాజాగౌడ్, శివ్వప్పగారి మాధవి శ్రీశైలం, వెల్మకన్నె సంతోష ఎల్లేశం, మోతి పాండు, రంగంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి హర్షిత, వ్యవసాయ విస్తరణ అధికారులు అంబిక, వినిత భవాని, ఆయా గ్రామాల కార్యదర్శులు, ఏఎన్ఎంలు, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా

**శంకర్‌పల్లి, డిసెంబర్ 26 ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు అండ గా ఉంటానని చేవెళ్ల ఎంపి రంజిత్‌రెడ్డి అన్నారు. మంగళవారం నగరంలోని ఆయన నివాసంలో శంకర్‌పల్లికి చెందిన బిఆర్ఎస్ నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సంద ర్భంగా ఎంపి మాట్లాడుతూ ప్రజల సమస్యల పట్ల పోరాడాలని కార్యకర్తలు, నాయకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కాంత్‌రెడ్డి, రఘునందన్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వామి మహాపడిపూజోత్సవం

**ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 26, ప్రభాతవార్త:** పోచారం మున్సిపల్ అన్నోజిగూడ శ్రీ ఆంజనేయ షిరిడిసాయి అయ్యప్ప స్వామి దేవాలయ ప్రాంగణంలో మంగళవారం శ్రీ అయ్యప్ప స్వామి మహాపడిపూజ... పంబ్బారట్టు పూజలు జరి గాయి. శ్రీ చంద్రమౌళి గురుస్వామి ఆధ్వర్యంలో ఆలయ ధర్మక్త బాలగోని బాల్‌రాజ్ గౌడ్, కౌన్సిలర్ బాలగోని వెంకటేశ్ గౌడ్ సమక్షంలో అయ్యప్ప స్వామి పడిపూజోత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా స్వామి వారిని పాలాభిషేకం, నేయ్యాభిషేకం, పుష్పాభిషేకం వంటి పూజలు చేశారు. గణపతి పూజలతో స్వా మివారికి అభిషేక పూజలు అయ్యప్ప మాలధారణ వహించిన భక్తులు స్వామి వారిని కీర్తనలతో కొలుస్తూ పూజలు చేశారు. అ నంతరం నిర్వహకులు భక్తులకు తీర్థ ప్రసాదంలతో పాటు అన్న దానం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గౌడ కల్లుగీ త సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్, ఆలయ వ్యవస్థాపక చైర్మన్ బాలగోని బాల్‌రాజ్ గౌడ్, టీపీసీసీ ఉపాధ్యక్షుడు సామల కిరణ్‌కుమార్ రెడ్డి, బీజేపీ రాష్ట్రనాయకుడు ఎంపీపీ వై. సుదర్శ న్‌రెడ్డి, పోచారం మున్సిపల్ కౌన్సిలర్ బాలగోని వెంకటేశ్ గౌడ్, బాలగోని సుమన్ గౌడ్, అయ్యప్ప మాలధారణ భక్తులు, గ్రామ స్తులు తదితరులు పెద్దఎత్తున స్వామి మహాపడిపూజోత్స వంలో పాల్గొన్నారు.

## ఫార్మాసిటీ రద్దుతో తాడిపర్తి గ్రామస్తులు హర్షం

### -ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి కృతజ్ఞతలు

**యాచారం డిసెంబరు26, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఎమ్మెల్యేగా మల్‌రెడ్డి రంగారెడ్డి గెలవడం ఇబ్రహీంపట్నంకి శాపంగా మారిన ఫార్మాసిటీ రద్దు హర్షిందగ్గ విషయమని ఈ ప్రాంత ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం మండల పరిధిలోని తాడిపర్తి గ్రామ స్తులు ఎమ్మెల్యేని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచ్ దూష రమేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురా లు మోతకాని మంజుల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ ఎత్తున తరలి మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఫా ర్మాసిటి రద్దుతో తమ చీరకాల కోరిక నేరవేరిందని ఈ ప్రాంతం సుభిక్షంగా ఉంటుందని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ఈ ప్రాం తానికి ఎంతో గొప్ప విజయం సాధించి పెట్టారని తమ భవిష్య త్తు ఏమైపోతుందనుకున్న తరుణంలో ఇలా తీర్పురావడం ఎం తో గొప్ప విషయమని భావించారు. కాలుష్య రహిత కంపెనీలు తీసుకువచ్చి ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుంచి సంస్థలతో ఇతర కంపెనీ ఏర్పాటు చేసి అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మె ల్యేని కోరారు.

## కక్ష సాధింపు కోసమే ఫిర్యాదు..

**మాడ్గుల, డిసెంబర్26, ప్రభాతవార్త:-** తనపై కక్ష సాదింపు కోసమే ఫిర్యాదులు, సోషల్‌మీడియాలో పోస్టులు పెడుతూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఇర్విన్ గ్రామానికి చెందిన కాంత్రి కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని ఇర్విన్ గ్రామానికి చెందిన తన మేనమామ వెంకటయ్యకు ఐదుమంది అక్కచెల్లెలు ఉన్నా రు. వారికి తన తాతల నుండి వస్తున ఆస్తిలో తమకు వాటా కావాలని 2020 సంవత్స రంలో 741/2020కల్వకుర్తి సివిల్ కోర్టు, హైకోర్టు 17247/2021లో కేసు నమోదు చేశారు. దీంతో ఆగ్రహించిన వెంకట య్య తమ ఆస్తులపై కాంత్రి కూమార్ కేసు వేయించాడని కక్షగట్టాడు. అప్పడి నుండి సందర్భం దొరికిన ప్రతిసారి కాంత్రికుమార్ రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పనిచేసి కోట్లు రూపాయలు సంపాదించా డని సోషల్ మీడియాలో పోస్టు చేస్తుడేవారు. అయితే కాంత్రికుమార్ పె ళ్లి సంబంధాల చూసిన ప్రతిచోట మాఅల్లుడు మంచివాడు కాదంటూ సంబంధాలను క్యాన్సల్ చేయించేవాడని ఆవేదన చెందాడు. ఇటీవల ఇర్విన్ గ్రామానికి చెందిన వెంకటయ్య సోదరుడు గోవింద్ కుమార్తెను వివాహంమైంది. దీంతో వెంకటయ్య తనపై మరింత కక్ష పెంచుకుని తనపై తప్పుదు ఫిర్యాదు, సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు చేస్తు నారు. తన తల్లి కేసు వేస్తే తనపై కక్ష సాధింపు చేస్తున్నారన్నారు. రెండు రోజుల క్రితం గ్రామ పెద్దల, సర్పంచ్ పుష్పలతజంగయ్యాయాదవ్ సమీ క్షంలో పంచాయితీ పెట్టాడానికి తమను హైదరాబాద్ నుండి పిలిపించా రు. గ్రామంలోని రైతువేదిక వద్ద పెద్దల వద్దకు వచ్చి అక్కడి నుండి వెళ్లి పోయి తన మామ గోవింద్‌తో గొడవ చేస్తుడుగా అక్కడికి వెళ్లిన తనపై, తనమామ గోవింద్‌పై దాడిచేసి తన బట్టలు తనే చించుకొని మాడ్గుల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాద్ చేయడం జరిగిదన్నారు. తన తల్లి చిన్నమ్మల కేసు విషయంలో తనకు ఎలాంటి సంబంధం లేదని కాంత్రి కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు.

### మృతుడి కుటుంబానికి రాధాకృష్ణ ట్రస్టు ఆర్థిక సాయం

**కడ్తాల్, డిసెంబరు 26 ప్రభాతవార్త :** కడ్తాల్ మండల పరిధిలోని సాలార్పూర్ గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు వడ్ల ఆచారి పరమపదించారు. గ్రామస్తుల నుంచి విషయం తెలుసుకున్న కడ్తాల్ మండల జడ్పీటిసి జర్పుల దశరథ్‌నాయక్ స్థానిక నాయకులతో కలిసి పార్థివ దేహనికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. అదేవిధంగా వారి కుటుంబానికి అన్ని వేళలా అండగా ఉంటానని రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్టు నుండి తక్షణ ఆర్థిక సహాయంగా రూ. 5 వేల ఆర్థిక సహాయం అందించారు. అదే విధంగా సాలార్పూర్ ఎంపి టిసి ప్రియా రమేష్ రూ. వేలు వ్యక్తిగతంగా అందించారు. కన్నీటి సోకంలో మునిగి ఉన్న వారి కుటుంబాన్ని జడ్పీటిసి ఓదార్చి మనోధైర్యా న్ని కల్పించారు. కార్యక్రమంలో ఎంపిటిసి ప్రియా రమేష్, సర్పంచ్ హరిచంద్ నాయక్, మాజీ ఎంపిపి సువాలి పంతు, మాజీ ఎంపిటిసి సాయిలు, మాజీ సర్పంచ్ రామకృష్ణ, ఉపసర్పంచ్ శ్రీశైలం, వార్డు స భ్యులు బాబాకుమార్, రాజు, శ్రీను, జయపాల్, నాయకులు పాల్గొన్నారు.

### ప్రజల నుండి దరఖాస్తుల స్వీకరణ

**బొరాన్‌పేట, డిసెంబర్ 26 ప్రభాతవార్త :** ప్రజాపాలనలో భాగంగా ఈ నెల 28వ తేది నుండి బొంరాస్‌పేట్ మండల వ్యాప్తంగా ప్రజల నుండి నూతన రేషన్‌కార్డుల కోసం దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని ఎంపిడిఓ వెంకన్నగౌడ్ తెలిపారు. రైతువేదికలలో ప్రజాప్రతినిధులు, ఉన్నత అధికారి(టీంలీడర్) సమక్షంలో అధికారులు దరఖాస్తుల స్వీకరణ, ఎంపిక ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 28వ నుండి జనవరి 6వ తేది వరకు ఉదయం 8 నుండి 12 గంటల వర కు, మధ్యాహ్నం 2గంటల నుండి 6గంటల వరకు దరఖాస్తుల స్వీకరణ ఉంటుందన్నారు.

# ప్రజా సమస్యల పోరాటంలో సిపిఐ ప్రముఖ పాత్ర

**కొడంగల్, డిసెంబర్ 26ప్రభాతవార్త**

దేశ రాజకీయాల్లో భారత కమ్యూనిస్టు(సీపీఐ) పార్టీ నిర్ణయాత్మక పాత్ర పోషిస్తున్నదని ఆ పార్టీ నాయకులు ఇందనూర్ బషీర్, నియోజకవర్గ కార్యదర్శి మైమూద్ అన్నారు. సీపీఐ పార్టీ 99వ అవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా మంగళవారం స్దానిక ప్రజాదర్బార్‌లో సీపీఐ పార్టీ జెంఢాను అవిష్కరించా రు. అనంతరం వారు మాట్లాడుతు 99 సంవత్సరాల ప్రస్దానంలో విప్లవకర పార్టీగా సీపీఐ అనేక పోరాటాలు నిర్వహించిందని గుర్తు చేశారు. నిజాం నిరంకు శత్వానికి వెట్టి చాకిరి విముక్తికి, జాగీర్దాలు, రజాకార్ల అగడాలకు వ్యతిరేకంగా మహోత్తర విరోచిత సాయుధ పోరాటాన్ని నిర్వహించిందన్నారు. భూ పోరాటాలు, భూ సంస్క రణలకై పోరాడి ప్రజా సమస్యల పోరాటంలో సీపీఐ ప్రముఖ పాత్ర పోషిస్తున్న దని పేర్కొన్నారు. ప్రజా సంఘాలు స్దాపించి వివిధ రంగాల్లో అనేక పోరాటాలు నిర్వహించి, కార్మిక హక్కులకై పోరాటాలు చేపడుతు మహిళా సాధికారత చట్టస భల్లో మూదవ వంతు రిజర్వేషన్‌లకై ఆందోళనతో ప్రజల పక్షాన నిలుస్తున్నదని తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శులు శ్యాంసుందర్, రాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా



మాట్లాడుతున్న సీపీఐ సీనియర్ నాయకులు ఇందనూర్ బషీర్

కార్యదర్శి రహీం, ఏఐవైఎఫ్ ముస్తాఫా, ఆశ్వరయ్య, అనంతయ్య, అనంతమ్మ, బిచ్చప్ప, మహ మ్మద్ రఫీలతో పాటు జీహెచ్ఎంసీ నాయకులు దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర అద్యక్షులు మునిరిప రాములు పాల్గొన్నారు.

# జనవరి 22 దేశ ప్రజలు గర్వించదగిన రోజు



చిలుకూరు బాలాజీ దేవాలయం ప్రాంగణంలో అయోధ్యలోని భవ్యశ్రీరాముని అక్షింతల వితరణ కార్యక్రమంలో పాల్గొన్న చిలుకూరు బాలాజీ దేవాలయం అర్చకులు రంగరాజన్

**మొయినాబాద్, డిసెంబర్ 26 ప్రభాతవార్త:** వచ్చే ఏడాది జనవరి 22న దేశ ప్రజలు ఎంతో గర్వించదగిన రోజు అని మనమంతా చెప్పుకోవడం జరుగుతుందని, పండుగలలోకెల్లా అయోధ్యలోని రామజన్మ భూమిలో విగ్రహప్రాణ ప్రతిష్ట పండుగ ఎంతో గొప్పదని చిలుకూరు బాలాజీ దేవా లయం ప్రధాన అర్చకులు సిఎస్ రంగరాజన్ తెలిపారు. మంగళవారం మండలపరిధిలోని చిలుకూరు బాలాజీ దేవాలయం ప్రాంగణం లో అయోధ్యలోని భవ్య శ్రీరాముని అక్షింతల వితరణ కార్యక్రమాన్ని నిర్వ హించగా రంగరాజన్ పాల్గొని మాట్లాడారు. 1947 జనవరి 22 నుంచి రామ రాజ్యం రావాలని అప్పట్లో రాముడే నిర్ణయించినట్లు తెలిపారు. దీనిపై అప్పట్లో హిందువులు పలు సభల్లో వాగ్దానం కూడా చేసినట్లు గుర్తు చేశారు. దేశంలోని ప్రతి ఇంటికి ఈ అక్షింతలు వెళ్లాలని సూచించారు. మనమంతా హనుమంతు లమై పనిచేయాలని అన్నారు. జనవరి 22న పెద్ద ఎత్తున పండుగ నిర్వహిం చుకోవాలని సూచించారు. ప్రతి గ్రామంలో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని వీక్షించే విధంగా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. భక్తులంతా ఆ సమయంలో భజనలు, సంకీర్తనలు, రామనామ జపాలు చేయాలని ఆయన ఆకాంక్షించారు. అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలు అన్ని గ్రామాలకు జనవరి 15 నాటికి ప్రతి ఇంటికి చేరాలని అన్నారు. శ్రీరాముని విగ్రహ ప్రతిష్టాపన అయ్యాక అక్షింతలు తలపై వేసుకోవాలని, అలాగే శుభకార్యాలకు వీటిని ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహారాష్ట్రకు చెందిన మాజీ మంత్రి సంజయ్ సావర్కర్, అనంతగిరి జిల్లా విశ్వహిందూ పరిష త్ కార్యదర్శి శ్రీలత రెడ్డి, హిందు సంఘాలనేతలు అంజన్‌కుమార్‌గౌడ్, దశరథరెడ్డి, గున్నాల గోపాల్ రెడ్డి, సహదేవ్‌గౌడ్, శ్రీరాములు, తూర్పు శ్రీనివాస్‌రెడ్డి, కుమ్మరి మహేందర్, ఇమ్మడి వినయ్‌రెడ్డి, హిందు సంఘాల నేతలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్

## అధైర్యపడొద్దు భవిష్యత్తు మనదే

### మాజీ ఎమ్మెల్యే సతీష్‌కుమార్

**హుస్నాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త :** బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, నాయకులు అధైర్యపడొద్దని, భవిష్యత్తు మనదేనని మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ అన్నారు. మంగళవారం హుస్నాబాద్‌లోని వ్యక్తిగత కార్యాలయంలో ఆయన పార్టీశ్రేణులతో సమావేశం నిర్వహించారు. గడిచిన ఎన్నికల్లో ఓడిపోయామని అధైర్య పడవద్దని ప్రజాస్వామ్యంలో గెలుపు, ఓటములు సహజమన్నారు. పార్టీ శ్రేణులకు, నమ్ముకున్న ప్రజలకు తాను అండగా ఉంటానని, గ్రామీణ స్థాయిలో ఉండే నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అండగా ఉండాలన్నారు.

**పడిపూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే...**

హుస్నాబాద్‌లోని అయ్యప్ప దేవాలయంలో మంగళవారం మహాపడిపూజ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సతీష్‌కుమార్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా అయ్యప్పను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**బిఆర్ఎస్ నాయకుడిని పరామర్శించిన వొడితల...**

హుస్నాబాద్ మండలం గాంధీనగర్‌కు చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొండముంజ రమేష్ ఇటీవల అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చిన విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ వారి నివాసానికి వెళ్లి పరామర్శించి, ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు.

## వైభవంగా గణపతి హవనం



గణపతి హవనం నిర్వహిస్తున్న దృశ్యం

**మెదక్ అర్బన్, డిసెంబర్ 26 ప్రభాతవార్త:** మండల మహాపడి పూజ పురస్కరించుకొని మంగళవారం మెదక్ పట్టణంలోని అయ్యప్ప దేవాలయం లో గణపతి హవనం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా మూలమూర్తుల హవనం, నవగ్రహ దిక్పాలక హవనం, క్షేత్ర పాలక బలి ప్రధానం, పూర్ణాహుతి నిర్వహించారు. గురుస్వాములు హరిదాస్, వైద్యరాజు, వేద పండితులు వైద్యరాజు, అంకుష్ శర్మ మంత్రోచ్చరణల నడుమ గణపతినల్ హవనం జరిగింది. అయ్యప్ప స్వాములు, భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి అశోక్, గురుస్వాములు గంగలక్ష్మీపతి, రామాంజనేయులు, వీర్‌కుమార్, కొండ శ్రీను, సత్యనారాయణ, పురం వెంకట్‌నారాయణ, పార్థీవనాథ్, శ్రీకాంత్‌రెడ్డి, రమేష్, ఆలయ బాధ్యతులు చక్రపాణి, రాజన్ పాల్గొన్నారు.

**నేడు మండల మహా పడిపూజ...**

అయ్యప్ప దేవాలయంలో బుధవారం మండల మహా పడిపూజ నిర్వహించనున్నట్లు ఆయల పూజాఇ వైద్య రాజు తెలిపారు. ఉదయం 5.05 గంటలకు ప్రభాతసేవ, స్వస్తివా, శ్రీ గణేష, సుబ్రమణ్య పూజ, అయ్యప్ప స్వామి రుద్రాభిషేకం, సహస్ర నామార్చన అభిషేకం, నక్షత్రం హారతి ఉంటుందని పేర్కొన్నారు.

## ఆరు గ్యారంటీలను పకడ్బందీగా అమలు

### యువజన కాంగ్రెస్ హుస్నాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడు బీనవేని రాకేష్‌యాదవ్

**కోహెడ, డిసెంబర్ 26, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయం లో ఇచ్చిన అరు గ్యారెంటీలను సిఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో పకడ్బంధీగా అమలు చేయడం జరుగుతుందని హుస్నాబాద్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బీనవేని రాకేష్ యాదవ్ అన్నారు. కోహెడ మండల పార్టీ కార్యాలయంలో మంగళవారం అయన విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం ప్రజా సంక్షేమం అన్నారు. అరు గ్యారెంటీలలో ఇప్పటికే రెండు గ్యారెంటీలను ప్రభుత్వం అమలు చేసిందన్నారు. త్వరలోనే మిగితా 4 గ్యారెంటీలను అమలు చేసి తీరుతుందన్నారు. రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ అధ్వర్యంలో హుస్నాబాద్ నియోజకవర్గం అన్ని రంగాల్లో ముందుకు పోతుందన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు కాంతాల శివారెడ్డి, జేరిపోతుల కుమారస్వామి, కొమిరే రాజశేఖర్, దూలం శ్రీనివాస్, గర్రిపల్లి రాజు, శాతవేని అజయ్, శామంతుల వెంకటేష్, బోలుమల్ల అనిల్, జేరిపోతుల సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దత్తాత్రేయ స్వామి వార్షికోత్సవం



పూజలు నిర్వహిస్తున్న భక్తులు

**చిన్నశంకరంపేట, డిసెంబర్ 26, ప్రభాతవార్త:** పట్టణంలోని అనంత పద్మనాభ స్వామి గుట్టపై జగద్గురు దత్తాత్రేయ స్వామి వారి 43వ వార్షికోత్సవంను మంగళవారం ఆలయ అభివృద్ధి కమిటి సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఉత్సవాలలో భాగంగా యోగీశ్వర భూమినాథం మహారాజ్ చిత్రపటాన్ని అనంత పద్మనాభ స్వామి గుట్ట చుట్టూ ఊరేగించారు. లక్ష్మీ నరసింహ స్వామి పాదపూజ, యజ్ఞం, అన్నధాన కార్యక్రమాలను నిర్వహించారు. చందంపేట, రుద్రారం, అంబాజిపేట, కామారం తదితర గ్రామాల నుండి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నధాన కార్యక్రమంలో పాల్గోన్నారు.

### ఆరు గ్యారంటీ పథకాలకు దరఖాస్తు చేయండి : ఎంపిపి

**దోమ, డిసెంబర్ 26 ప్రభాతవార్త :** తెలంగాణలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టబోతున్న ఆరు గ్యారంటీ పథకాలకు అర్హులైన లబ్దిదారులు దరఖాస్తు చేయాలని దోమ మండల పరిషత్ అద్యక్షురాలు అనుసూయ తెలిపారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ప్రచారంలోతెలిపి గెలిచిన పరిగి శాసనసభ్యులు టి.రాం మెహన్‌రెడ్డి హామిలను నెరవేర్చుటకై ఈ కార్యక్రమం చేపట్టడం జరుగు తుందన్నారు. దోమ మండ లంలోని 36 గ్రామపంచాయతీ ప్రజలు ఆయా గ్రామపంచాయతీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించి నట్లు తెలిపారు. దోమ మండల ప్రత్యేక అదికారులుగా ఎంపిడివో, తహాసిల్ దార్, మండల పరిషత్ అద్యక్షురాలిని నియమిం చడం జరిగిందని అన్నారు. వారిపర్యవేక్షణలో లబ్దిదారుల ఎంపికజరుగుతున్నట్లు పేర్కొన్నారు. కొత్తఇండ్లు, కొత్తరేషన్‌కార్డులకు, కొత్తపెన్షన్‌లకు, గృహలక్ష్మి, మహాలక్ష్మి పథకాలకు ఇతర పథకాలకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈ నెల 28 తేది నుండి జనవరి 6 వతేది వరకు దోమమండలములోని ఆయా గ్రామ పంచాయ తీల వారు ఆ గ్రామ పంచాయతీ కార్యాలములో దరఖాస్తు చేసుకోవాలని అన్నా రు. ఆయా గ్రామల పంచాయతీ కార్యదర్శులను దరఖాస్తు తేదిలను వివరాల కొరకు సంప్రదించాలని తెలిపారు.

# ప్రజా పాలన విజయవంతానికి కృషి చేయాలి

### కాంగ్రెస్ శ్రేణులకు మాజీ మంత్రి చంద్రశేఖర్



మాట్లాడుతున్న చంద్రశేఖర్

**జహీరాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** ఈ నెల 28వ తేదీ నుంచి జనవరి 6వ తేదీ వరకు నియోజకవర్గంలోని ఆయా గ్రామాల్లో నిర్వహించే ప్రజాపాలన గ్రామసభలను ప్రజలు సద్వినియోగం చేసుకునేలా కాంగ్రెస్ శ్రేణులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని మాజీ మంత్రి, నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి డాక్టర్ చంద్రశేఖర్ సూచించారు. మంగళవారం పట్టణంలోని ఎస్వీ కన్వెన్షన్ హాల్‌లో ప్రజా పాలన గ్రామ సభలపై నియోజకవర్గంలోని న్యాల్‌కల్, జహీరాబాద్, ఝరాసంగం, కోహీర్, మొగుడంపల్లి మండలాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ప్రభుత్వం అమలు చేయనున్న 6 గ్యారంటీలకు సంబంధించి ప్రజల నుంచి ఒకే ధరఖాస్తును స్వీకరించనుందని, అందుకు ప్రజలు పథకాలను అందుకునేందుకు ధరఖస్తులు చేసుకునేలా కాంగ్రెస్ శ్రేణులు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపిపి గిరిధర్‌రెడ్డి, ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హనుమంత రావుపాటిల, రామలింగారెడ్డి, బిరేదార్ శ్రీనివాస్ రెడ్డి, నరసింహారెడ్డి, మక్సుద్, పట్టణ అధ్యక్షులు కండెం నర్సింలు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హర్షద్ అలీ, ఎంపిపిలు మాధవి దేవిదాస్, నాయకులు ఎంజి రాములుయాదవ్, ముల్తాని, గౌని శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే సంజీవరెడ్డిని సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

## ఎమ్మెల్యే దంపతులను సన్మానించిన కాంగ్రెస్ నేతలు

**మనూర్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డిని కాంగ్రెస్ యువ నాయకులు మంగళవారం ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే సంజీవరెడ్డి, సతీమణి పట్లోళ్ల అనుపమరెడ్డిలను కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు అంబికె నగేష్ సత్కరించి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో నాయకులు ఆనస శివకుమార్ పాల్గొన్నారు.

## నవాబుపేటలో రామజన్మభూమి అక్షింత శోభాయాత్ర



నవాబుపేటలో అక్షింతల వితరణకై శోభాయాత్ర నిర్వహిస్తున్న దృశ్యం

**హత్నూర, డిసెంబరు 26, ప్రభాతవార్త:** జనవరిలో శ్రీరాముని ప్రాణ ప్రతిష్ఠను పురస్కరించుకుని శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ఆధ్వర్యంలో రామ జన్మభూమి నుంచి సరఫరా అయిన అక్షింతలను మంగళవారం మండలం లోని ఆయా గ్రామాలకు పంపిణీ చేశారు. నవాబుపేట గ్రామస్తులు అక్షింతలు, శ్రీరాముల ఫొటో, ఆహ్వానపత్రాలను తీసుకొని శ్రీరాముడిని స్మరిస్తూ గ్రామంలో ఆలయంలో అక్షింతలను భద్రపర్చారు. కార్యక్రమంలో హిందూ బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా దత్త జయంతి ఉత్సవాలు

### -పాల్గొన్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి



మాధురలో దత్తాత్రేయ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న భక్తులు

**హత్నూర్, డిసెంబరు 26,ప్రభాతవార్త:** మండలంలోని మాధుర గ్రామంలో మంగళవారం దత్తజయంతి ఉత్సవాలను భక్తులు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. దత్తాత్రేయ ఆలయంలో ఈ నెల 18వ తేదీ నుండి ఉత్సవాలు(జాతర) ప్రారంభం అయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అందంగా అలంకరించిన ఎడ్లు, బండ్ల ఊరేగింపు చూడముచ్చటగా కొనసాగింది. ఉత్సవాలను తిలకించేందుకు గ్రామస్తులతోపాటు పరిసర గ్రామాలు, మండలాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. మంగళవారం ఆలయంలో నిర్వహించిన చండీ హోమంలో ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతర ఉత్సవాలు ప్రశాంతంగా సాగేలా పటాన్‌చెరు ఇంచార్జి డీఎస్పీ బాలాజీ ఆధ్వర్యంలో సిఐ వేణుకుమార్, ఎస్ఐ సుభాష్ సిబ్బందితో నిఘా ఏర్పాటు చేశారు.

## గ్రామసభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### -అవగాహన సభలో ఎంపిపి గిరిధర్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎంపిడిఓ సుమతి

**జహీరాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** ఈ నెల 28వ తేదీ నుంచి నిర్వహించనున్న ప్రజా పాలన గ్రామసభలకు మండలంలోని ఆయా గ్రామ పంచాయతీలలో ఏర్పాట్లు పూర్తిచేసినట్లు ఎంపిపి అధ్యక్షులు గిరిధర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో గ్రామసభల నిర్వహణపై అవగాహన సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి గిరిధర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో నిర్వహించే గ్రామ సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందించే 6 గ్యారంటీలకు సంబంధించి ప్రజల నుంచి ధరఖాస్తులు స్వీకరిస్తారన్నారు. 28న మండలంలోని చిరాగ్‌పల్లిలో ఉదయం, మధ్యాహ్నం కొత్తూర్(బి)లో గ్రామ పాలన సభలను నిర్వహిస్తారన్నారు. ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి తుమ్మ ప్రసాద్, ఎంపిడిఓ పి సుమతి, ఎంపిఓ మహేష్, ఆయా శాఖల అధికారులు సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## మాదారంకు దత్త భక్తుల పాదయాత్ర

**చౌటకూరు, డిసెంబరు 26, ప్రభాతవార్త:** దత్త జయంతి ఉత్సవాల్లో పాల్గొనేందుకు చౌటకూరు నుంచి హత్నూర మండలం మాదారంలోని దత్తాత్రేయ ఆలయానికి భక్తులు పెద్దసంఖ్యలో పాదయాత్రగా మంగళవారం తరలివెళ్లారు. దత్తాత్రేయుడిని స్మరిస్తూ భక్తులు నిర్వహించిన పాదయాత్ర చూపరులను ఆకట్టుకుంది. మాదారంకు చేరుకున్న చౌటకూరు భక్తులు ఆలంయలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి మాసం గ్రామం నుంచి మాదారంలోని దత్తాత్రే ఆలయనికి చేరుకుని పూజా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉంటామని భక్తులు పేర్కొన్నారు.

## 'ప్రజాపాలన' ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి : ఎంపిపి

**వెల్దుర్తి, డిసెంబర్26 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ఎంపీడీవో సమావేశ మందిరంలో ఎంపీపీ స్వరూపనరేందర్‌రెడ్డి అధ్యక్షతన మంగళవారం ప్రజాపాలన కార్యక్రమ నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ స్వరూప నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ సందర్భంగా ఈ నెల 28వ తేదీ నుండి జనవరి 6వ తేదీ వరకు ప్రతి గ్రామంలో గ్రామసభలు నిర్వహించి, నూతన ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలకు సంబంధించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించం జరుగుతుందన్నారు. కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. తహశీల్దార్ తులసీరాం, ఎంపీడీవో వెంకటలక్ష్మమ్మ ఆధ్వర్యంలో మండలం లోని అన్ని గ్రామాల్లో ప్రజాపాలన నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రమేష్‌గౌడ్, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ స్వరూప నరేందర్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎంపిపి చందన ప్రశాంత్‌రెడ్డి

## ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలి : ఎంపిపి

**పాపన్నపేట, డిసెంబరు 26, ప్రభాతవార్త:** ఈ నెల 28వ తేదీ నుంచి జనవరి 6వ తేదీ వరకు ఆయా గ్రామాల్లో నిర్వహించే ప్రజా పాలన గ్రామ సభల్లో దరఖాస్తులు అందించేందుకు వచ్చిన ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు, కలగకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు తగు చొరవ తీసుకోవాలని ఎంపిపి చందనప్రశాంత్‌రెడ్డి కోరారు. మంగళవారం పాపన్నపేటలో వెలుగు కార్యాలయంలో ప్రజాపాలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేయనున్న 5 పథకాలకు సంబంధించి ప్రజలనుంచి దరఖాస్తులను అందుకుంటారని, అందుకు ప్రజలు గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామసభకు ఒకరోజు ముందు టాం-టాం చేయించాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చిన ధరఖాస్తులను పంచాయతీ కార్యదర్శులు రికార్డులో నమోదు చేయాలని సూచించారు. విధులను విస్మరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి సతీష్‌కుమార్, తహసీల్దార్ లక్ష్మణ్‌బాబు, ఇంచార్జి ఎంపిడిఓ లక్ష్మీకాంత్‌రెడ్డి, ఎస్ఐ మహిపాల్‌రెడ్డి, కో-ఆప్షన్‌సభ్యులు గౌస్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు జగన్, సర్పంచులు గురుమూర్తి గౌడ్, లింగారెడ్డి, వెంకట్ రాములు, బాపురెడ్డి, నవీన్, ప్రభాకర్‌రెడ్డి, సంజీవరెడ్డి, దాసు, మల్లేశం, ఎంపిటిసి సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులో ఉండాలి : ఆర్డీవో

**పుల్కల్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** ఈ నెల 28వ తేదీనుంచి ఆరంభం కానున్న ప్రజాపాలన గ్రామసభల్లో ప్రజాప్రతినిధులు(సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు) ప్రజలకు అందుబాటులో ఉండాలని అందోల్ ఆర్‌డిఓ పాండు సూచించారు. మంగళవారం మండలకేంద్రంలోని రైతువేదికలో ప్రజాప్రతినిధులతో ప్రజా పాలన గ్రామ సభలపై ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. కొత్త రేషన్ కార్డులు, గృహ నిర్మాణానికి సంబంధించి ధరఖాస్తు పత్రాలను ప్రజాప్రతినిధులు ప్రజలకు అందించాలని సూచించారు. ప్రతి ఒక్కరు ప్రజా పాలన గ్రామ సభలను సద్వినియోగం చేసుకునేలా ప్రజాప్రతినిధులు తమ వంతు చొరవ తీసుకోవాలని ఆర్‌డిఓ పాండు సూచించారు.

## ప్రజాపాలనపై అవగాహన సదస్సు



మాట్లాడుతున్న ఎంపిడీవో జగదీశ్వర్

**నిజాంపేట, డిసెంబర్ 26, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని ప్రజా పరిషత్‌కార్యాలయంలో మంగళవారం ఎంపీపీ దేశెట్టి సిద్ధరాములు అధ్యక్షతన ప్రజాపాలనపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ మేరకు ఎంపీడీవో జగదీశ్వర్‌చారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 6 గ్యారంటీ పథకాలను అమలు చేయడానికి ప్రజల నుండి దరఖాస్తులను ఈనెల 28 నుండి జనవరి 6 వరకు ప్రతి గ్రామపంచాయతీలో దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ ఎం. గోవిందు, ఎంపీవో రాజేందర్, విద్యుత్తు ఏఈ గణేష్, ఏపీవో శ్రీనివాస్, పంచాయత్ రాజ్ ఏఈ శరత్, ఇరిగేషన్ ఏఈ బిక్షపతి, వర్క్ ఇన్‌స్పెక్టర్ మహారాజ్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు అమరసేనారెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు నరసింహారెడ్డి, చంద్రవర్ధిని యాదగిరి, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు హరీఫ్ హుస్సేన్, ప్రశాంత్‌గౌడ్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రామాయంపేటలో దత్తాత్రేయ జయంతి

**రామాయంపేట, డిసెంబర్ 26, ప్రభాతవార్త :** పట్టణంలో శ్రీదత్తాత్రేయ దేవాలయం పాండచెరువు కట్ట వద్ద వేడుకలు ఘనంగా జరిగాయి. మంగళవారం శ్రీదత్తాత్రేయ జయంతి సందర్భంగా స్వామి వారికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించి అనంతరం ప్రత్యేక పూజలు మరియు భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సరిదె వెంకటేశం, అరుణ్‌కుమార్ కుటుంబ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు నక్క సిద్ధరాములు, నవాత్ రాజేంద్రప్రసాద్, నవాత్ ప్రభాకర్, నవాత్ కిరణ్, పటేరి రాము, నవాత్ మహేష్, నవాత్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**నిజాంపేట, డిసెంబర్ 26, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కే. వెంకటాపూర్ గ్రామానికి చెందిన బారాస పార్టీ కార్యకర్త చెనమైన సత్యం భార్య అనిత మరణించిన విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ అనిల్‌కుమార్ 5 వేల ఆర్థిక సహాయం మృతురాలి కుంటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతురాలి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని వారి కుటుంబానికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఎంపీటీసీ మరియు నాయకులు దయాకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య శ్రీరాముల అక్షింతల పంపిణీ

**కొమురవెల్లి, డిసెంబర్ 26, ప్రభాతవార్త :**

శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్ కొమురవెల్లి మండలశాఖ అధ్వర్యంలో అయోధ్య నుంచి వచ్చిన శ్రీరాముల వారి అక్షింతలను కొమురవెల్లి హనుమాన్ దేవాలయం నుంచి వివిధ గ్రామాలకు అక్షింతలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్, భజరంగ్ దళ్ జిల్లా కన్వీనర్ ఎక్కలదేవి శ్రీనివాస్, భజరంగ్‌దళ్ మండల కన్వీనర్ బైరి రాజేందర్, కనకయ్య, సర్పంచ్ స్వామి, శ్రీనివాస్, శివ, నవీన్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.



అయోధ్య శ్రీరాముల వారి అక్షింతలను తీసువచ్చిన దృశ్యం



మాట్లాడుతున్న మండల ప్రత్యేకాధికారి గీత

## పకడ్బందీగా ప్రజాపాలన సభలను నిర్వహించాలి

### మండల ప్రత్యేకాధికారి గీత

**జోగిపేట, డిసెంబర్ 26,ప్రభాతవార్త:** ప్రజాపాలనా కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని మండల ప్రత్యేకాధికారి గీత అన్నారు. మంగళవారం ఎంపిపి కార్యాలయంలో నిర్వహించిన మండలస్థాయి సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఈ నెల 28నుంచి జనవరి 6 వరకు ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో ప్రభుత్వం ఆరు గ్యారంటీలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించనున్నారని, ఈ ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరం మేరకు కౌంటర్లు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆమె సూచించారు. ఎక్కడా కూడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. మహిళలకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలన్నారు. ఆరు గ్యారెంటీ పథకాలకు ఒకే దరఖాస్తు సరిపోతుందన్నారు. దీనికి రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు జత చేయాలని తెలిపారు. అధికారులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో అందోలు ఎంపిపి బాలయ్య, జడ్పీటిసి రమేష్, ఎంపిడిఓ సత్యనారాయణ, ఎంపిఓ సౌజన్య, ఎంఇఓ క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

**మున్సిపల్‌లో...**

అందోలు-జోగిపేట మున్సిపాలిటిలో ప్రజాపాలన కార్యక్రమానికి ఛైర్మన్ గూడెం మల్లయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఇందులో వార్డుల వారీగా అధికారులను నియమించి ఈ కార్యక్రమానికి సంబంధించి ఎలాంటి చర్యలు తీసుకోవాలనే వివరాలను కమీషనర్ తిరుపతి వారికి సూచించారు.

## ఘనంగా హనుమాన్ శోభాయాత్ర...

### పాల్గొన్న కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి



శోభాయాత్రలో పాల్గొన్న కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి

**రామాయంపేట, డిసెంబర్ 26, ప్రభాతవార్త :** రామాయంపేట సబ్ డివిజన్‌కేంద్రంలో మంగళవారం హనుమాన్ సేవాసమితి ఆధ్వర్యంలో ఘనంగా హనుమాన్ శోభాయాత్ర జరిగింది. ఉదయం 11.30 గంటలకు పట్టణంలోని రామాలయం నుండి శోభాయాత్ర ప్రారంభమైంది. శ్రీఅభయాంజనేయ స్వామి ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాల్లో భాగంగా మొదటిరోజు గురుస్వామి లాలాగౌడ్ ఆధ్వర్యంలో ఊరేగింపు నిర్వహించారు. ఊరేగింపులో ఆంజనేయస్వామి పాటలు, భక్తుల కోలాటాల మధ్య పలువురు వ్యక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. శోభాయాత్రలో కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటారమణారెడ్డి, రామాయంపేట మున్సిపల్ చైర్మెన్ పల్లె జితేందర్‌గౌడ్, బిజెపి నాయకులు నవాత్ రాజేంద్రప్రసాద్, శంకర్‌గౌడ్, పోచమ్మల అశ్వినిముదిరాజ్, నవాత్ కిరణ్, రేణుక శ్రీనివాస్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## కాసాని వీరేష్‌కు ఘన సన్మానం



సన్మానం చేస్తున్న దృశ్యం

**రామాయంపేట, డిసెంబర్ 26, ప్రభాతవార్త :** అమ్మెచూర్ భారతీయ కబడ్డీ అసోసియేషన్ జాతీయ ఉపాధ్యక్షుడిగా నియమితులైన కాసాని వీరేష్‌ను మంగళవారం ముదిరాజ్ సంఘం మహాసభ నాయకుడు పుట్టి రాజు సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వీరేష్ మాట్లాడుతూ భారతీయ, జాతీయ కమిటీ విశిష్ట సేవలు అందించాలని, యువకులను అంతర్జాతీయ స్థాయిలోకి తీసుకురావాలని, అదే నా ప్రథమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్, మధుసూదన్‌రెడ్డి, చంద్రహాస్, సతీష్, ప్రముఖ సినీ గేయ రచయితలు తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వారి కళ్యాణానికి ఏర్పాట్లు ప్రారంభం : ఈవో

**కొమురవెల్లి, డిసెంబర్ 26, ప్రభాతవార్త :** జనవరి 7న జరిగే శ్రీ మల్లికార్జున స్వామి వారి వార్షిక కళ్యాణోత్సవ ం సందర్భంగా దేవాలయంలో రంగులు వేయడంతో పాటు పంచరంగుల అలంకరణ తడకల పందిళ్లు, విద్యుత్ దీపాల అలంకరణ, కళ్యాణ వేదిక సుందరీకరణ ఆన్‌లైన్ ద్వారా టెండర్లు పూర్తి చేసి పనులు ప్రారంభించినట్లు ఈవో బాలాజీ తెలిపారు. శ్రీ స్వామి వారి కళ్యాణ, బ్రహోత్సవ అహ్వాన పత్రికలు, గోడ పత్రికలు పంపిణీ జరుగుతుందన్నారు. కళ్యాణోత్సవానికి హారయ్యే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఈవో వివరించారు.



స్వామి వారి సన్నిధిలో రంగులు వేస్తున్న దృశ్యం



ఎమ్మెల్యే సంజీవరెడ్డిన సన్మానిస్తున్న గౌడ్గావ్ కాంగ్రెస్ శ్రేణులు

## ఎమ్మెల్యే సంజీవరెడ్డికి సన్మానం

**నాగల్‌గిద్ద, డిసెంబరు 26, ప్రభాతవార్త:** నారాయణఖేడ్ శాసనసభ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా విజయం సాధించి తొలిమారు శాసన సభ తలుపులు తట్టిన డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డిని మండలంలోని గౌడ్గామ జన్వాడ గ్రామ కాంగ్రెస్ నాయకులు మంగళవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అనిల్‌పాటిల్, గురునాథ్, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు అంబేద్కర్ జీవిత చరిత్రపై నాటక ప్రదర్శన

**జహీరాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** ఈ నెల 27వ తేదీ సాయంత్రం 6 గంటలకు పట్టణంలోని శెట్కార్ ఫంక్షన్ హాల్‌లో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జీవిత చరిత్ర నాటకాన్ని (సంఘం శరణం గచ్చామి) ప్రదర్శించనున్నట్లు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ డిప్యూటీ డైరెక్టర్ టి. అఖిలేష్‌రెడ్డి తెలిపారు. అంబేద్కర్ జీవితం, ఆశయాలు, సిద్ధాంతాలను ప్రచారం చేయాలన్న సంకల్పంతోనే నాటకాన్ని ప్రదర్శిస్తున్నట్లు వివరించారు. సంగారెడ్డి జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న నాటకాన్ని అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ కళాకారులు ప్రదర్శిస్తారన్నారు. నాటకాన్ని తిలకించేందుకు అంబేద్కర్ అభిమానులు, రాజకీయ నాయకులు, అంబేద్కర్ సంఘాలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు.

## ప్రజా పాలన గ్రామ సభలకు ఏర్పాట్లు పూర్తి : ఎంపిడివో

**నాగల్‌గిద్ద, డిసెంబరు 26, ప్రభాతవార్త:** ఈ నెల 28వ తేదీ నుంచి మండలంలో ప్రారంభం కానున్న ప్రజా పాలన గ్రామసభలకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు ఎంపిడిఓ కవ్‌లాస్ రాజశేఖర్ పేర్కొన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులతో గ్రామ పాలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామసభల్లో పాటించాల్సిన పద్ధతులు, ప్రజల నుంచి దరఖాస్తుల స్వీకరణపై పంచాయతీ కార్యదర్శులకు ఎంపిడిఓ వివరించారు. విధి నిర్వహణలో అలక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామసభలను ప్రజలు సద్వినియోగం చేసుకునేలా టాం-టాంచేయాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు.

## 235 మంది స్వాములకు శబరిమలై వెళ్లేందుకు విమాన టిక్కెట్లు

**అమీన్‌పూర్, డిసెంబర్26 ప్రభాతవార్త:** అమీన్‌పూర్ ప్రాంతానికి చెందిన హెచ్ కంపెనీ ఫౌండర్ చైర్మన్ ప్రవీణ్‌కుమార్ స్వామి అయ్యప్ప స్వాములకు శబరిమలై వెళ్లేందుకు సొంత నిధులతో ఉచితంగా విమాన సౌకర్యం కల్పించి దాతృత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాలుగా శబరిమలలో అయ్యప్ప స్వామిని దర్శించుకోవడానికి ప్రత్యేక విమానం ఏర్పాటు చేసి వందలాది స్వాములను ప్రోత్సహించడం జరిగిందన్నారు. ఈ సంవత్సరం 235 మందికి ప్రత్యేక విమానం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. హైదరాబాద్ రాజీవ్‌గాంధీ ఎయిర్ పోర్ట్ నుండి జనవరి 12వ తేదీన 1.45 గంటలకు బయలుదేరడం జరుగుతుందని, తిరిగి 15వ తేదీన తిరిగి రావడం జరుగుతుందని చెప్పుకొచ్చారు.

## కనుల పండుగగా అయ్యప్పస్వామి మహా పడిపూజ

**పెద్దశంకరంపేట, డిసెంబర్ 26 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో అయ్యప్ప శరణు ఘోషతో మార్మోగింది. సోమవారం రాత్రి ప్రసన్న కత్తి స్వామి ఇంట్లో అయ్యప్పస్వామి మహా పడిపూజను రామచంద్రాచారి గురుస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రంగురంగుల పూలు, విద్యుత్ దీపాలతో ఏర్పాటు చేసిన మంటపంలో వినాయకుడు, సుబ్రహ్మణ్యస్వామి, అయ్యప్పవిగ్రహాలకు ప్రతిష్ఠించి ధూప దీప నైవేద్యాలు సమర్పించి అయ్యప్ప పడిపూజను ఘనంగా నిర్వహించారు. రామన్నగురుస్వామి, శ్రీహరి గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన భజన కార్యక్రమం అందరినీ ఎంతగానో ఆకట్టుకుంది. పూజానంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు మురళీపంతులు, పరంధాం, రామ్మూర్తి, సుధీర్, సురేంద్ర, తిరుమల రాజు, సాయిరాం గురుస్వాములతో పాటు అయ్యప్ప భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అన్నదానం

**కొల్చారం, డిసెంబర్26 ప్రభాతవార్త:** కొల్చారం మండలం అప్పాజిపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచి నాయిని సునితా వెంకట్‌గౌడ్, ధనరాజ్‌లు నర్సాపూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా వాకిటి సునితా లక్ష్మారెడ్డి విజయం సాధిస్తే కర్ణాటక రాష్ట్రంలోని గనుగాపూర్ శ్రీ దత్తాత్రేయస్వామి దగ్గర అన్నదానం నిర్వహిస్తామని మొక్కుకోవడం జరిగిందని తెలిపారు. సునితా రెడ్డి ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలిచిన సందర్భంగా మంగళవారం గనుగాపూర్ దత్తాత్రేయస్వామిదగ్గర అన్నదానం నిర్వహించి మొక్కు చెల్లించుకోవడం జరిగిందన్నారు. సునితారెడ్డి విజయం కోసం సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధనురాజ్, రాజుగౌడ్, ఆంజనేయులు, పండరీ, పశుపతి, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక

**వెల్దుర్తి, డిసెంబర్ 26 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన మాసాయిపేటలో మంగళవారం నూతన ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందని ఎమ్మార్పీఎస్ నాయకులు మాసాయిపేట యాదగిరి మాదిగ తెలిపారు. ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాలను బలోపేతం చేసేందుకు నూతన ఎమ్మార్పీఎస్ నూతన కమిటీలను ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఇందులో భాగంగానే మాసాయిపేట మండలానికి చెందిన గుడ్డి శోభారాణిని మాదిగ మమిళా సమాఖ్య జిల్లా అధికార ప్రతినిధిగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. వినోద్‌ను మాదిగ విద్యార్థి సమాఖ్య జిల్లా అధికార ప్రతినిధిగా ఎన్నుకోవడం జరిగిందని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మాసాయిపేట మాదిగ, జిల్లా ఇంచార్జి లింగంపల్లి శ్రీనివాస్‌లు వివరించారు. ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నూతన ఎమ్మార్పీఎస్ జిల్లా కమిటీని ఎన్నుకోవడం జరిగిందన్నారు. త్వరలోనే గ్రామ, మండల స్థాయి కమిటీలను పూర్తి చేస్తామని వారు తెలిపారు.

## 'ప్రజాపాలన'లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**అమీన్‌పూర్, డిసెంబర్ 26 ప్రభాతవార్త:** సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములు కావాలని అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి కోరారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కౌన్సిల్ సర్వసభ్య సమావేశానికి చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 28 నుండి వచ్చే నెల 6వ తేదీ వరకు ప్రతి వార్డులో ప్రజల సమక్షంలో సభలు ఏర్పాటు చేసి వివిధ సంక్షేమ పథకాలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ జ్యోతిరెడ్డి, ఆయా వార్డు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి

## వ్యక్తి అదృశ్యం..

**వెల్దుర్తి, డిసెంబర్ 26 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన వెల్దుర్తి గ్రామ పంచాయతీ పరిధిలోని శేరిలా గ్రామానికి చెందిన ఓ వ్యక్తి అదృశ్యమైన సంఘటన జరిగింది. అదృశ్యమైన వ్యక్తి కుమారుడు నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం... తండ్రి బండ శ్రీనివాస్ (45) డిసెంబర్ 1వ తేదీన సుచిత్రలో వెల్దుర్తికి చెందిన చెందిన ఓ వ్యక్తి శుభకార్యం ఉండటంతో వెళ్లాడని, వారి ఇంటి నుండి బయలుదేరి టీ కొట్టుకని వెళ్లిన వ్యక్తి ఎంతకు తిరిగి రాలేదని తెలిపారు. సుచిత్ర, కుత్బుల్లాపూర్ పరిసర ప్రాంతాల్లో ఆచూకీ కోసం వెతికామన్నారు. అయినప్పటికీ ఆచూకీ తెలియకపోవడంతో డిసెంబర్ 6న బషీర్‌బాగ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఆచూకీ తెలిస్తే 964073130 నెంబర్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని వారు కోరారు.